V3 NEWS
లక్ష్యం సమాజహితం



www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
గురువారం
06-06-2024
సంపుటి : 01 | సంచిక : 33 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ
M.A,MSW,PGDCJ,LLB
CMD


## డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు

- కాంగ్రెస్ పార్టీ ప్రమాణ స్వీకారం చేసిన రోజే నిర్వహణ
- ఉత్సవాలకు సోనియా గాంధీకి ఆహ్వానం
- సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు
- ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:**
ప్రతి ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు జరుగుతాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ వేడుకలు సచివాలయంలోని అన్ని కార్యాలయాల్లో నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేస్తామని స్పష్టం చేశారు. ఈ ఏడాది నిర్వహించే ఉత్సవాలకు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని పిలవాలనుకుంటున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలోనే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కాగా, మిగతా2లో...

## రేవంత్ రెడ్డికి భంగపాటు తప్పలేదు

- ప్రజలకు నచ్చకపోతే బండకేసి కొడతారు
- ఆరునెలల కాలంలోనే ఛీ అనిపించుకున్న సీఎం
- రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ కామెంట్స్

2



# కేసీఆర్‌కు చెక్!

## చుట్టుముట్టిన రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మోడీ

- ముగ్గురితోనూ ఏ క్షణమైనా ముప్పే?
- పదేళ్ల అవినీతి, అక్రమాలపై నజర్
- మెడకు బిగియనున్న ఫోన్ ట్యాపింగ్ కేసు
- ఘోరంగా పడిపోయిన బీఆర్ఎస్ గ్రాఫ్
- కేసీఆర్ ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా నష్టమే..!

### క్షణం క్షణం భయమే..

పదేళ్ళలో జరిగిన అవినీతి, అక్రమాలకు తోడు ట్యాపింగ్ విషయంపై రేవంత్ సీరియస్ యాక్షన్ తీసుకోవాలని అనుకుంటే చాలు కేసీఆర్ ఇబ్బందుల్లో పడటం ఖాయం. తెలంగాణలో రేవంత్, ఏపీలో చంద్రబాబు, కేంద్రంలో మోడీ ముగ్గురికి ముగ్గురూ కేసీఆర్ కు బద్ధశత్రువులనే చెప్పాలి. అందుకనే ఏ రూపంలో కేసీఆర్ ను సమస్యలు ఎప్పుడు చుట్టుముడుతాయో ఎవరు చెప్పలేకున్నారు.

**విశ్వంభర, హైదరబాద్ :**
ఉద్యమనేత, గులాబీ దళపతి, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఎక్కడ ప్రసంగం స్టార్ట్ చేసినా.. పిట్టకథలతో ప్రారంభించడం అలవాటు. ప్రతిపక్షాలపై వ్యంగస్త్రాలతో చలోక్తులు విసురుతూ విమర్శలు గుప్పించడంతో ఆయనకు ఆయనే సాటి. ప్రస్తుత సమయంలో కేసీఆర్‌పై కూడా ఓ నానుడి చెప్పక తప్పదు. ఓడలు బండ్లవ్వటం.. బండ్లు ఓడలు అవ్వడం, హీరోలు జీరోలు అవుతాయనే సామెతలు కేసీఆర్ సరిగ్గా సెట్ అవుతాయి. కేసీఆర్ ఇప్పుడున్న పరిస్థితికి ఈ సూత్రం సరిగ్గా సరిపోతుంది. ఎందుకంటే గడచిన కొద్దికాలంగా కేసీఆర్‌కు దెబ్బమీద దెబ్బ పడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవటంతో మొదలైన ఎదురుదెబ్బలు ఇంకా తగులుతునే ఉన్నాయి. బీఆర్ఎస్ పరిస్థితి ఎంత దయనీయంగా తయారైందంటే తెలంగాణలో మొత్తం 17 పార్లమెంటు సీట్లలో ఒక్కదానిలో కూడా గెలవలేదు. రెండు నియోజకవర్గాల్లో రెండోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మిగిలిన 15 నియోజకవర్గాల్లో మూడోస్థానంలోనే ఉండిపోయింది. మరీ అన్యాయం ఏమిటంటే ఏడు నియోజకవర్గాల్లో అసలు డిపాజిట్లే దక్కలేదు. ఓటింగ్ శాతం సైతం 17 శాతానికి పడిపోయింది. ఈ లెక్కలు చూస్తే చాలు కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పరిస్థితి ఎలాగుందో అంచనావేయటానికి.


**చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. మధ్యన కేసీఆర్**

ఇక మరో రెండు కీలక విషయాలు చూస్తే కేసీఆర్‌కు బద్ధవిరోధి అయిన చంద్రబాబునాయుడు ఏపీలో అధికారంలోకి వచ్చారు. అలాగే కేంద్రంలో నరేంద్రమోడీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకోబోతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితోనే కేసీఆర్‌ను సమస్యలు కమ్ముకోవటం మొదలైంది. ఎన్నికల్లో ఓటమి మామూలే అయినా కేసీఆర్‌కు ప్రబలవిరోధి అయిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవటాన్ని తట్టుకోలేకపోతున్నారు.

మిగతా2లో...

## 12న చంద్రబాబు ప్రమాణస్వీకారం

- మొదట 9వ తారీకున చేస్తారని ప్రకటించిన టీడీపీ
- 9న ప్రధాని మోడీ ప్రమాణస్వీకారం ఉండటంతో వాయిదా
- చంద్రబాబు ప్రమాణస్వీకారానికి మోడీ సహ కూటమి నేతలు?



2

## సెక్రటేరియట్‌లో రూ.30 కోట్లతో పార్కింగ్

- రోడ్ల నిర్మాణానికి 24 గంటలు పని చేసే యంత్రాలు
- టిమ్స్ ఆస్పత్రుల భవన నిర్మాణాల జాప్యం ఎందుకు..?
- వెంటనే అందుబాటులోకి తెచ్చేలా నిర్మాణం చేయాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



2



## చంద్రబాబు 'ఇండియా'లోకి రావాలి

- దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలి
- నియంతృత్వంపై ఏపీ ప్రజల తీర్పు అభినందనీయం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- రేవంత్‌ను కలిసి అభినందించిన సీపీఐ ప్రతినిధుల బృందం

**విశ్వంభర, జూబ్లీహిల్స్:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డిని సీపీఐ నాయకులు కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి బుధవారం మిగతా2లో...

## కూటమిలోకి కొత్త పార్టీలను ఆహ్వానిస్తున్నాం

- రాజ్యాంగ విలువలను కాపాడే నిబద్ధత ఉన్న పార్టీలనే..
- ఎన్నికల ఫలితాలు మోడీకి వ్యతిరేకంగా వచ్చాయి
- మోడీ నైతికంగా ఓడిపోయారు
- 'ఇండియా' సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**విశ్వంభర, ఢిల్లీ:** తమ ఇండియా కూటమిలోకి కొత్త పార్టీలను ఆహ్వానిస్తున్నామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఖర్గే నివాసంలో కూటమి పార్టీల నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ... మిగతా2లో...

## 'మా' నుంచి హేమ సస్పెండ్?

- సభ్యుల అభిప్రాయం కోరిన మంచు విష్ణు
- సస్పెండ్ చేయాలని ఎక్కువ మంది సూచన
- క్లీన్‌చిట్ వచ్చేంత వరకు సస్పెండ్‌కు నిర్ణయం
- నేడు ప్రకటించనున్న మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్

2



## ఎన్‌డీఏ నేతగా మోడీ

- తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన కూటమి
- వరుసగా మూడోసారి నరేంద్రుడు ఎన్నిక
- హాజరైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్

**విశ్వంభర, ఢిల్లీ:** జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) పక్ష నేతగా నరేంద్ర మోడీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఢిల్లీలో ప్రధాని మోడీ నివాసంలో బుధవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు ఎన్‌డీఏ పక్షాల నేతలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఆమోదించారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని మిగతా2లో...

# బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి బదిలీ

### అందుకే కమలం పార్టీకి 8 సీట్లు

- కేసీఆర్, మోడీ కలిసి ప్రభుత్వాన్ని పడగొట్టే ప్లాన్
- అలా చేస్తే మహారాష్ట్ర ఫలితాలే తెలంగాణలో రిపీట్
- రాముడి పేరుతో ఓట్లు అడుక్కున్న బీజేపీ
- 'మోడీ గ్యారంటీ' వల్లే ఆ పార్టీ సీట్లు కోల్పోయింది
- బీఆర్ఎస్‌కు మిగిలింది బుడిద, గుండుసున్నే..
- చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి వెళ్తా..
- మహబూబ్ నగర్ ఓటమి బాధ్యత నాదే
- ఇకపై రోజుకు రెండు గంటలు అదనంగా పని చేస్తా
- లోక్ సభ ఎన్నికల ఫలితాలు సంతృప్తినిచ్చాయి
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:**
లోక్‌సభ ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సాధించిన సీట్లు, ఓటింగ్‌పై సంతృప్తి తెలిపారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్‌లపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో వంద రోజుల్లో గ్యారెంటీలను అమలు చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చితే ఓటు వేయాలని లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలను అడిగామని తెలిపారు. అందుకే రాష్ట్రంలో 8 మంది కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు మిగతా2లో...

## మిస్టర్ రేవంత్ రెడ్డి.. నోరు, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు

- నేను పోరాటాలు చేసినోడిని.. నీలాంటి వారికి భయపడ
- తాను ఎవరి దయా దాక్షిణ్యాలతో ఎంపీగా గెలవలేదు
- బీజేపీ శ్రేణుల కష్టంతోనే విజయం సాధించా
- మహబూబ్ నగర్, మల్కాజిగిరి గురించి మాట్లాడు
- సిట్టింగ్ స్థానం గెలిపించుకోలేక పొంకనాలు కొడుతున్నావా..?
- సీఎం పై రఘునందన్ ఆగ్రహం



2



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 147 | ₹ 169 |
| **స్కిన్** | **స్కిన్‌లెస్** |
| ₹245 | ₹279 |

## 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం

**విశ్వంభర, అమరావతి :** తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న తేదీ మారింది. ఆయన సీఎంగా ఈనెల అ2న ప్రమాణస్వీకారం చేయనున్నారు. మొదట 9వ తారీకున చేయనున్నట్లు ప్రకటించినా ఢిల్లీ టూర్ అనంతరం తేదీని మార్చారు. ఈ నెల 8 లేదా 9న ప్రధాని ప్రమాణస్వీకార కార్యక్రమం ఉన్న నేపథ్యంలో ఆ కార్యక్రమానికి హాజరైన అనంతరం ఏపీలో చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఎన్డీఏ మిత్రపక్షాలు సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉన్నందున తెలుగుదేశం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీజేపీ పార్లమెంటరీ భేటీ తర్వాత, మరోసారి ఎన్డీఏ నేతల సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి ఎన్డీఏ భేటీకి కూటమిలోని ఎంపీలంతా హాజరుకావాలని నిర్ణయించారు. ఎల్లుండి రాష్ట్రపతి ముర్మును కలిసి ఎన్డీఏను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరనున్నారు. అందులో భాగంగా ఈ నెల 8న ప్రధాని ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని, ఆ కార్యక్రమం అనంతరం చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు టీడీపీ వర్గాలు వెల్లడించాయి. చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని హాజరవుతారనే వార్తలు వినిపిస్తున్నాయి.

## సెక్రటేరియట్‌లో రూ.30 కోట్లతో పార్కింగ్

**విశ్వంభర, హైదరాబాద్:** రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని, అధ్వానంగా మారిన రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని ఆర్అండ్‌బీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత అయిదేళ్లుగా రోడ్లు నిర్మించక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ ప్రభుత్వం రాగానే వెంటనే కార్యాచరణ చేపట్టినప్పటికీ ఎన్నికల కోడ్ రావడం వల్ల రోడ్ల నిర్మాణ పన్ను వల్ల పనులన్ని పెండింగ్‌లో పడిపోయాయని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణం ప్రారంభించి 24 గంటలు పనిచేసే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి టిమ్స్, నిమ్స్, హైదరాబాద్ కలెక్టరేట్, సచివాలయంలో రోడ్లు, పార్కింగ్ తదితర అంశాలపై మాట్లాడారు. సచివాలయంలో 30 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన పార్కింగ్ పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని ఆదేశించారు. పార్కింగ్ షెడ్స్ లేకుండా బిల్డింగ్ ప్లాన్‌కు ఎలా అనుమతులు ఇచ్చారని అధికారులను ప్రశ్నించారు. సోలార్ పార్కింగ్‌కు ప్రణాళిక సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి తెలిపారు.

**భవన నిర్మాణాల జాప్యంపై ఆగ్రహం**

నాలుగు టిమ్స్ ఆస్పత్రుల భవన నిర్మాణాల జాప్యంపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనాల నిర్మాణాలకు నిధుల కొరత లేకపోయినప్పటికీ పనుల్లో జాప్యంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వీలైతే సగం భవనం నిర్మాణం పూర్తికాగానే ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి సమాంతరంగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా 2 వేల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సీఆర్ఐఎఫ్ పనులకు ఎన్నికల నియమావళి కారణంగా టెండర్లు పిలవలేకపోయామని, జూన్ 6 నుంచి ప్రక్రియ ప్రారంభిస్తామని మంత్రికి అధికారులు తెలియజేశారు. అమెరికన్ తెలుగు అసోసియేషన్ సభలతో పాటు అధికార కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఈ నెల 6 నుంచి ఆరు రోజుల పాటు అమెరికాకు వెళ్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో ఆర్అండ్‌బీ కార్యదర్శి విజయేందిరబోయి, ఈఎన్సీ గణపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డీఏగా నేతగా మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌డీఏ ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ విధానాల కారణంగా గత పదేళ్లలో దేశంలోని 140కోట్ల మంది ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు ఓ తీర్మానం ఆమోదించారు. "దాదాపు 6 దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీఏ ఐక్యంగా పోరాడి విజయం సాధించింది. మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పేదలు, మహిళలు, యువత, రైతులు, దోపిడీకి గురవుతున్న, అణగారిన వర్గాలకు అభివృద్ధికి కట్టుబడి ఉంది. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా దేశం సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది." అంటూ నేతలు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ నేత, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, శివసేన నేత, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, ఎల్జేపీ నేత చిరాగ్ పాసవాన్, ఎన్‌సీపీ నేత ప్రఫుల్ పటేల్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమిలోకి కొత్త పార్టీలను ఆహ్వానిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగ విలువలను కాపాడే నిబద్ధత ఉన్న పార్టీలను కూటమిలోకి స్వాగతిస్తున్నట్లు ఖర్గే చెప్పారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో తాము ఐక్యంగా, కృతనిశ్చయంతో పోరాడామని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రధాని మోదీకి స్పష్టమైన నైతిక పరాజయమనీ, వ్యక్తిగతంగా, రాజకీయంగా ఆయనకు భారీ నష్టమని తెలిపారు. ప్రజా తీర్పు మోదీకి, ఆయన రాజకీయ శైలికి వ్యతిరేకంగానే వచ్చిందన్నారు. ప్రజల అభీష్టాన్ని తారుమారు చేయాలని మోదీ నిర్ణయించుకున్నారని ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతోపాటు శరద్ పవార్, స్టాలిన్, చంపయీ సోరెన్, తేజస్వీ యాదవ్, సీతారాం ఏచూరి, రాఘవ్ చడ్డా, కల్పనా సోరెన్ సహా ఇతర ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు.

## కేసీఆర్‌కు చెక్!

(మొదటి పేజీ తరువాయి)



అందుకనే రేవంత్ సీఎం అయినదగ్గర నుండి కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ప్రతిరోజు నానా రచ్చచేస్తున్నారు. తమ హయాంలో జరిగిన తప్పిదాలను కూడా రేవంత్ ప్రభుత్వం ఖాతాలో వేసేసి నానా రకాలుగా ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి రాబోతున్నట్లు జోస్యం కూడా చెప్పారు. అయితే అందుకు భిన్నంగా జగన్ దారుణంగా ఓడిపోయారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతుండటాన్ని కేసీయార్ ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారంటే అతిశయోక్తికాదు. పైగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పాటు అవ్వటంలో చంద్రబాబు కీలకపాత్ర పోషిస్తుండటం బహుశా కేసీఆర్ కు బాగా ఇబ్బందనే చెప్పాలి. ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా రేవంత్ రెడ్డి ఏపీకి నాలుగోసారి ముఖ్యమంత్రి కాబోతున్న చంద్రబాబు మనిషే. ఇద్దరికీ కేసీఆర్ కామన్ శత్రువు. వీళ్ళకి అదనంగా కేంద్రంలో నరేంద్రమోడీ ఉండనే ఉన్నారు. రేవంత్ ఇబ్బంది పెట్టదలచుకుంటే కేసీఆర్ పరిస్థితి చాలా దారుణంగా తయారవుతుందనటంలో సందేహంలేదు. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసీఆర్ తాజాగా కోర్టు స్పందించిన తీరుతో మరింత ఇబ్బందులో పడబోతున్నారు. ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ ను అరెస్టు చేసి విచారించాలని మంత్రులు, కాంగ్రెస్ నేతలు ఎప్పటినుండో డిమాండ్ చేస్తున్నారు.

# బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి బదిలీ

(మొదటి పేజీ తరువాయి)



గెలిచారని హర్షం వ్యక్తం చేశారు. వంద రోజుల పాలన తర్వాత 41 శాతం ఓట్లు కాంగ్రెస్‌కు పడ్డాయని వెల్లడించారు. అసెంబ్లీ ఓట్ల శాతం కంటే ఎక్కువగా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చాయని పేర్కొన్నారు. 'కాంగ్రెస్ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. రాష్ట్రంలో మాకు 8 ఎంపీ సీట్లు గెలిపించి ప్రజలు ఆశీర్వదించారు. మా రెఫరెండాన్ని ప్రజలు సమర్థించారు. 8 ఎంపీ సీట్లు గెలిపించిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. 2019లో 3 సీట్లు ఉంటే ఇప్పుడు ఆ మూడు కాస్త 8 ఎంపీ సీట్లుగా మారాయి.' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి బదిలీ...**

**ఇక మిగిలింది గుండు సున్నే..**

బీఆర్ఎస్ ఏడు సీట్లలో డిపాజిట్లు కోల్పోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. 7 సీట్లలో బీజేపీను గెలిపించి బీఆర్ఎస్ నేతలు అవయవదానం చేశారని, బీఆర్ఎస్ నుంచి బలహీన అభ్యర్థులను బరిలోకి దింపి బీజేపీ నేతల గెలుపు కోసం కేసీఆర్ కృషి చేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో బీఆర్ ఎస్‌కు వచ్చిన 22 ఓట్ల శాతాన్ని ఈ ఎన్నికల్లో కమలం పార్టీకి బదిలీ చేశారని ధ్వజమెత్తారు. 2001 నుంచి 2023 వరకు సిద్దిపేటలో బీఆర్ఎస్‌కు మెజార్టీ వచ్చిందన్న రేవంత్ రెడ్డి, సిద్ది పేటలో బీఆర్ ఎస్ ఓట్లను హరీశ్‌రావు బీజేపీకి బదిలీ చేయించారని ఆరోపించారు. అందుకే బీఆర్ఎస్ ఓటింగ్ 16.5 శాతానికి పడిపోయిందన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపర్చాలన్న బీఆర్ఎస్ కుట్రలను ప్రజలు తిప్పికొట్టారని వ్యాఖ్యానించారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి రాలేదు. చిల్లర మల్లర కారణాలు చెప్పి తప్పించుకున్నాడు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు హోదా పోషించాలని రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు గుండుసున్న ఇచ్చారు. బీఆర్ఎస్ చస్తూచస్తూ బీజేపీని బతికించింది. బీఆర్ఎస్ నాయకుల ఆత్మ గౌరవాన్ని కేసీఆర్ బీజేపీకి తాకట్టుపెట్టాడని రేవంత్ విమర్శించారు. కేసీఆర్ చేస్తున్న దుర్మార్గాన్ని సెక్యులర్ ఫోర్సెస్ గమనించాలి. బీఆర్ఎస్ పార్టీకి బూడిద నే మిగిలింది. ఆ బూడిద తీసుకొని మీ బావకి, నాన్నకి పూయాలంటూ కేటీఆర్ ను ఉద్దేశించి రేవంత్ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఏర్పడినప్పటి నుండి పార్లమెంట్ లో ప్రాతినిధ్యం లేకుండా ఉండడం ఇదే మొదటిసారి అని రేవంత్ అన్నారు.

**మహబూబ్ నగర్‌లో పార్టీ ఓటమికి నాదే బాధ్యత..**

తాను జిల్లాకు ముఖ్యమంత్రిని కాదని రాష్ట్రానికి సీఎం అని, తన బాధ్యత రాష్ట్రానికి పరిమితమని రేవంత్ అన్నారు. అయితే పీసీసీ అధ్యక్షుడిగా పార్టీ గెలుపు ఓటములకు తానే బాధ్యుడినన్న రేవంత్, తన జిల్లా అయిన మహబూబ్‌నగర్‌లో పార్టీ ఓటమికి తాను బాధ్యత వహిస్తున్నట్లు చెప్పారు. ఈరోజు నుండి మరో రెండు గంటలు అదనంగా పని చేస్తాం. రాష్ట్రంలో ఏ సీటు గెలిచినా, ఏ సీటు ఓడినా నాదే బాధ్యత. గెలుపు ఓటములు నేనే బాధ్యత తీసుకుంటా. మాకు వచ్చిన ఫలితాలు ఉగాది పచ్చడి లాగా ఉన్నాయి. వాటిని స్వీకరిస్తున్నాను. కేసీఆర్ బీజేపీతో బేరసారాలు చేసుకుంటున్నాడు. ఆత్మ ప్రబోధానుసారం బీఆర్ఎస్ నాయకులు నిర్ణయాలు తీసుకోవాలని రేవంత్ సూచించారు. కేసీఆర్ రాజకీయ జూదగాడు. కేసీఆర్ రాజకీయాల్లో ఉన్నన్ని రోజులు ఇలాంటి కుట్రలు చేస్తూనే ఉంటాడు. ప్రపంచంలోనే అత్యంత అవినీతి పరుడు కేసీఆర్, ఆయనతో బీజేపీ స్నేహం ఎలా చేస్తోందంటూ రేవంత్ ప్రశ్నించారు.

**చంద్రబాబు ప్రమాణస్వీకారానికి వెళ్తా..**

ఏపీలో ఏ ప్రభుత్వం వచ్చినా సామరస్యంగానే రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుంటామని తాను గతంలోనే చెప్పానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆంధ్రాలో విజయ ఢంకా మోగించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే.. ఆ కార్యక్రమానికి తనను ఆహ్వానిస్తే తప్పకుండా వెళ్తానని తెలిపారు. ఉమ్మడి రాజధాని హైదరాబాద్ చట్టపరంగా తేలిపోయిందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు సంపూర్ణ రాజధాని అని గుర్తు చేశారు. ఏపీ ప్రత్యేక హోదా చట్టబద్ధతో కూడుకున్న హామీ అన్న రేవంత్.. రాహుల్ గాంధీ విస్పష్టంగా ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడానికి కట్టుబడి ఉన్నారని పునరుద్ఘాటించారు.

### రాముడు పేరుతో ఓట్ల యాచకానికి పాల్పడిన బీజేపీ

"రాముడు పేరుతో ఓట్ల యాచకానికి పాల్పడిన బీజేపీని రాముడు కూడా క్షమించలేదు. రామ మందిర నిర్మాణం చేపట్టిన ఫైజాబాద్‌లో బీజేపీ ఓడిపోయింది. బీజేపీతో కేసీఆర్ బేరసారాలు చేసుకుంటున్నారు. కేసీఆర్ ఉన్నంత కాలం కుట్రలు, కుతంత్రాలు ఉంటాయి. మా ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర జరుగుతున్నాయనే అనుమానాలున్నాయి. ప్రపంచంలోనే అత్యంత అవినీతి పరుడు కేసీఆర్ అని బీజేపీ ఆరోపించింది." అని రేవంత్ అన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి మోడీ తమ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని చూస్తే మహారాష్ట్ర ఫలితాలే వస్తాయని హెచ్చరించారు. అక్కడ మహా కూటమి ప్రభుత్వాన్ని కూల్చితే మోడీ తలెత్తుకోలేని ఫలితాలను ప్రజలు ఇచ్చారని వెల్లడించారు. మోడీని దేశ ప్రజలు తిరస్కరించారని, ఒక్క వ్యక్తి పేరుతో 'మోడీ గ్యారంటీ' అనిచెప్పడం వల్లే బీజేపీకి మెజార్టీ రాలేదని స్పష్టం చేశారు. అందుకే ఎన్డీయే కూటమిలోని మరో వ్యక్తిని ప్రధాని చేయాలని బీజేపీకి సూచించారని రేవంత్ రెడ్డి అన్నారు. వెంటనే మోదీని తన పదవికి రాజీనామా చేయాలని ఎన్డీయే నేతలు కోరాలన్నారు.

## మిస్టర్ రేవంత్ రెడ్డి.. నోరు, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు

**విశ్వంభర, హైదరాబాద్:** బీజేపీ నేత రఘునందన్ రావు సీఎం రేవంత్ రెడ్డి పైన తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. తాను ఎవరి దయా దాక్షిణ్యాల వల్ల ఎంపీగా గెలవలేదని కేవలం.. మా బీజేపీ శ్రేణుల కష్టం, అహంకారపూరిత కేసీఆర్ కుటుంబానికి, హరీశ్ రావు దుర్మార్గపు క్రియలకు మెదక్ పార్లమెంట్ ప్రజలు ఇచ్చిన తీర్పు వల్లే గెలిచానని బీజేపీ నేత రఘునందన్ రావు తెలిపారు. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి బదిలీ కావడం వల్లే తాను గెలిచానని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను రఘునందన్ రావు ఖండించారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..'మిస్టర్ రేవంత్ రెడ్డి..నా గురించి కానీ నా పార్టీ గురించి మాట్లాడే ముందు నోరు ఒళ్లు రెండు దగ్గర పెట్టుకుని మాట్లాడండి అంటూ హెచ్చరించారు. రఘునందన్ రావు జై తెలంగాణ అని నినదించినోడు, పోలీసోలతో కలబడ్డోడ్ని. నీ లాంటి వారికి భయపడే వ్యక్తిని కాదు' అని వార్నింగ్ ఇచ్చారు. 2013లో బీఆర్ఎస్‌ను వీడిన నాటి నుంచి కేసీఆర్, హరీశ్ రావుతో తాను చేస్తున్న పోరాటం మెదక్ పరిధిలోని ఏ చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని తెలిపారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ, మల్కాజిగిరిలో తన సొంత సిట్టింగ్ ఎంపీ స్థానం గెలిపించలేకపోయిన రేవంత్ రెడ్డి పొంకనాలు కొడుతున్నాడని ఎద్దేవ చేశారు. 8 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని మరి ఆ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఓట్లు కాంగ్రెస్ కు బదిలీ అయ్యాయా అని బీజేపీ నేత రఘునందన్ రావు ప్రశ్నించారు.



## చంద్రబాబు 'ఇండియా'లోకి రావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, పశ్య పద్మ, ఇ.టి.నర్సింహాలు వెళ్లి కలిశారు. రాష్ట్రంలో కూటమి తరుపున కాంగ్రెస్ 8 లోక్‌సభ స్థానాలు, ఉప ఎన్నికలో ఒక ఎంఎల్ఏ స్థానం గెలుచుకోవడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి సీపీఐ నేతలు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో, జాతీయ స్థాయిలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ గెలుపొందిన 8 నియోజకవర్గాలలో ఏడు చోట్ల బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిందని, తద్వారా స్పష్టం బీజేపీకి బీఆర్ఎస్ ఓట్లు బదిలీ అయినట్లు అర్థమవుతోందన్నారు. చివరకు సిద్ధిపేట, గజ్వేల్‌లో కూడా ఇదే పరిస్థితి అని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మొత్మమ్మీద ఇండియా కూటమి మంచి ఫలితాలే సాధించిందన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా ఈ ఫలితాలు వచ్చాయని, మునుపటిలా ఎన్‌డీఏ ప్రభుత్వం ఏక పక్షంగా పోకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు.



**చంద్రబాబు 'ఇండియా'లోకి రావాలి**

అనంతరం కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మంచి ఫలితాలు సాధించిన టీడీపీ అధ్యక్షులు చంద్రబాబునాయుడుకు అభినందనలు తెలిపారు. అయితే, దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆయన ఇండియా కూటమిలోకి వస్తే బాగుంటుందని కోరారు. నియంతృత్వంపై ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన తీర్పును ఆయన అభినందించారు. రాష్ట్రం బీజేపీ 8 స్థానాలు గెలవడం వాస్తవబలంతో కాదని, బీఆర్ఎస్ ఓట్ల బదిలీ బలంతోనే అది జరిగిందన్నారు.




### ఘనంగా పర్యావరణ దినోత్సవం

సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ గ్రూప్ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ హర్కర ఆధ్వర్యంలో గ్రూప్ సభ్యులు బుధవారం పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లోని నాంపల్లిలో రెడ్ హిల్స్ లో హార్టికల్చర్ ట్రైనింగ్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి 350 మందికి పైగా సభ్యులు హాజరై విజయవంతం చేశారు. ఏర్పాట్లకు సీటీజీ గ్రూప్ అడ్మినిస్ట్రేటర్ సరోజ నాయకత్వం వహించారు. శ్రీదేవి, అసిస్టెంట్ డైరెక్టర్, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ టెర్రస్ గార్డెనింగ్ మరియు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. జల సత్యనారాయణ, హైడ్రో జియాలజిస్ట్ (రిటైర్డ్) వర్షపు నీటి సంరక్షణ పద్ధతులను హైలైట్ చేశారు. – **విశ్వంభర, నాంపల్లి**



### చంద్రబాబుకు అభినందనలు

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన టీడీపీ కూటమికి, కాబోయే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి శిల్పా ఆర్ట్ క్రియేషన్ హైదరాబాద్ వ్యవస్థాపకుడు కాపర్తి ప్రకాశ్ శుభకాంక్షలు తెలియ జేశారు.

**-విశ్వంభర, హైదరాబాద్**



## 'మా' నుంచి హేమ సస్పెండ్?

**విశ్వంభర, సినిమా:** బెంగళూరు రేవ్ పార్టీ కేసులో సినీ నటి హేమ అరెస్టైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమెపై చర్యలు తీసుకోవాలని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) లోని పలువురు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. అయితే.. ఇప్పటి వరకు మా ప్రెసిడెంట్ మంచు విష్ణు ఈ విషయంపై ఆచితూచి వ్యవహరిస్తున్నారు. కాగా.. తాజాగా హేమను మా నుంచి సస్పెండ్ చేయాలని యోచిస్తున్నారు. హేమను సస్పెండ్ చేయాడానికి సభ్యుల అభిప్రాయాలు కోరుతూ మా అసోసియేషన్ గ్రూప్‌లో విష్ణు మెసేజ్ పెట్టారు. అధిక శాతం మంది సభ్యులు సస్పెండ్ చేయాలని రిప్లయ్‌లు ఇచ్చారట. దీంతో హేమకు క్లీన్‌చిట్ వచ్చేంత వరకు సస్పెండ్ చేయాలని మంచు విష్ణు నిర్ణయం తీసుకున్నారట. దీనిపై నేడు అధికారిక ప్రకటన చేయనున్నారు. బెంగళూరులోని ఓ ఫామ్‌హౌస్‌లో గత నెలలో జరిగిన రేవ్ పార్టీలో హేమ పాల్గొంది. దీంతో ఆమెను విచారణకు హాజరు కావాలని బెంగళూరు పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ ఆమె విచారణకు హాజరు కాలేదు. ఇటీవల మరోసారి నోటీసులు ఇవ్వగా విచారణ అనంతరం ఆమెను అరెస్టు చేశారు. అనంతరం ఆమెను న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా జూన్ 14వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు.

## డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రమాణ స్వీకారం చేసిన రోజున తెలంగాణ తల్లి ఉత్సవాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు.

**తెలంగాణ తల్లి విగ్రహ రూపంలో మార్పులు**

తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాలకు చెందిన ప్రత్యేకతలను తెలంగాణ తల్లి రూపకల్పనలో జోడించారు. తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా బతుకమ్మ, గద్వాల, పోచంపల్లి చీర, కరీంనగర్ వెండి మెట్టెలు, కోహినూర్ వజ్రం, జాకబ్ వజ్రం, పాలమూరు, మెదక్, అదిలాబాద్ మెట్ట పంటలకు చిహ్నంగా జొన్న కంకెలు, నిజామాబాద్, వరంగల్ జిల్లాల సంస్కృతికి చిహ్నంగా బంగారు నగలు, భరతమాత ముద్దు బిడ్డగా అందమైన కిరీటం, వడ్డాణం, జరీ అంచుచీర నిండైన కేశ సంపద ఇలా ఎన్నో చారిత్రక, సాంస్కృతిక విశేషాలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి మార్పు చేసేందుకు ప్రయత్నించింది. ఇందులో భాగంగా తుది రూపంపై చర్చలు జరుగుతున్నాయని అసెంబ్లీలో నిర్ణయం తీసుకుంటామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని వివరించారు.

## రేవంత్ రెడ్డికి భంగపాటు తప్పలేదు

**విశ్వంభర, హైదరాబాద్:** రేవంత్ ఎన్ని ప్రగల్భాలు పలికినా భంగపాటు తప్పలేదు అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఎంపీ ఎన్నికలకు బీజేపీ ఓట్లు 22 శాతం పెరిగితే.. కాంగ్రెస్‌కు ఒక్క శాతం కూడా పెరగలేదని అన్నారు. రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ ఐదేళ్ళ పాలన కొనసాగించాలని కోరుకుంటున్నాం. వారంతట వారు కొట్లాట పెట్టుకొని పడిపోతే మేమేం చేస్తాం. ప్రజలకు నచ్చకపోతే బండకేసి కొడతారు. తెలంగాణ ప్రజలు మా మీద పెట్టిన నమ్మకం విశ్వాసం ఒమ్ముకానివ్వం అని తెలిపారు. తెలంగాణ ప్రజానీకానికి శిరస్సు వంచి నమస్కారం. దేశం సురక్షితంగా సుభిక్షంగా ఉండాలన్నా.. ఆత్మగౌరవం నిలబడాలన్నా మోడీకే మా ఓటు అని ప్రజలు వేశారు. అసెంబ్లీలో 15 శాతం ఉన్న ఓటు బ్యాంక్ 35 కి పెరిగింది. కానీ అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా, డబ్బులు పంచినా వారి ఓటు శాతం పెరగలేదు. రాబోయే ప్రభుత్వం బీజేపీదే. ఆరునెలల కాలంలోనే ఛీ అనిపించుకున్న సీఎం రేవంత్ మల్కాజిగిరి నా సీటు అని ప్రగల్భాలు పలికారు అని మండిపడ్డారు. ఎన్ని విషప్రచారాలు చేసినా, సీఎం కుటుంబసభ్యులు స్వయంగా డబ్బులు పంచిన భంగపాటు తప్పలేదని ఈటల రాజేందర్ అన్నారు.




# విజయం.. అపజయం

తెలంగాణ లోక్ సభ విన్నర్స్ వీళ్లే..

కాంగ్రెస్ 8, బీజేపీ 8 సీట్లు కైవసం

హైదరాబాద్‌లో ఎగిరిన పతంగి

ఎవరు ఎవరిపై సాధించారు..?

ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయి..?

అధికారికంగా ప్రకటించిన లిస్ట్ ఇదే!

లోక్ సభ ఫలితాలు మంగళవారం వెలుబడ్డాయి. దేశంలో ఏన్డీఏ కూటమి అధికారం చేపట్టగా, ఇండియా కూటమి ప్రతిపక్షానికే పరిమితం అయింది. ఇక తెలంగాణలో 17 లోక్ సభ స్థానాలు ఉండగా కాంగ్రెస్ పార్టీ ఎనిమిది స్థానాలు గెలుచుకోగా, బీజేపీ మరో ఎనిమిది సీట్లలో విజయం సాధించారు. మిగిలిన హైదరాబాద్ లోక్ సభ స్థానాన్ని మజ్లిస్ పార్టీ కైవసం చేసుకుంది. కాగా, తెలంగాణ వ్యాప్తంగా ఏ స్థానంలో ఏ పార్టీ, ఏ అభ్యర్థి గెలిచారు.. మొదటి స్థానంలో ఉన్న పార్టీ ఏది? రెండు, మూడో స్థానాల్లో ఏ పార్టీ నిలిచింది అనే వివరాలు సమగ్రంగా అందిస్తున్నాం.

- విశ్వంభర, హైదరాబాద్



లోక్ సభ :అదిలాబాద్
పేరు : గడ్డం నగేష్
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :568168

లోక్ సభ : అదిలాబాద్
పేరు : ఆత్రం సుగుణ
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :477516

లోక్ సభ : అదిలాబాద్
పేరు : ఆత్రం సక్కు
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు :137300

లోక్ సభ : కరీంనగర్
పేరు : బండి సంజయ్
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :585116

లోక్ సభ : కరీంనగర్
పేరు : వెల్చాల రాజేందర్ రావు
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :359907

లోక్ సభ : కరీంనగర్
పేరు : వినోద్ కుమార్
పార్టీ : బీ.ఆర్.స్
పోలైన ఓట్లు :282163

లోక్ సభ : నిజామాబాద్
పేరు : అరవింద్ ధర్మపురి
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :592318

లోక్ సభ : నిజామాబాద్
పేరు : జీవన్ రెడ్డి తాటిపర్తి
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :483077

లోక్ సభ : నిజామాబాద్
పేరు : గోవర్ధన్ బాజిరెడ్డి
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు :102406



లోక్ సభ : మెదక్
పేరు : రఘునందన్ రావు
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :471217

లోక్ సభ : మెదక్
పేరు : నీలం మధు
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :432078

లోక్ సభ : మెదక్
పేరు : పి. వెంకట్రామ రెడ్డి
పార్టీ :బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు : 396790

లోక్ సభ : మల్కాజ్ గిరి
పేరు : ఈటల రాజేందర్
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు : 991042

లోక్ సభ : మల్కాజ్ గిరి
పేరు : సునిత మహేందర్ రెడ్డి
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు : 599567

లోక్ సభ : మల్కాజ్ గిరి
పేరు : రాగిడి లక్ష్మారెడ్డి
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు : 300486

లోక్ సభ : సికింద్రాబాద్
పేరు : జి. కిషన్ రెడ్డి
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు : 473012

లోక్ సభ : సికింద్రాబాద్
పేరు : దానం నాగేందర్
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు : 423068

లోక్ సభ : సికింద్రాబాద్
పేరు : పద్మారావు. టి
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు : 129586



లోక్ సభ : చేవెళ్ల
పేరు : కొండా విశ్వేశ్వర్ రెడ్డి
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు : 809882

లోక్ సభ : చేవెళ్ల
పేరు : డా. గడ్డం రంజిత్ రెడ్డి
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు : 636985

లోక్ సభ : చేవెళ్ల
పేరు : కాసాని జ్ఞానేశ్వర్
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు : 178968

లోక్ సభ : మహబూబ్ నగర్
పేరు : అరుణ . డీ.కే
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు : 510747

లోక్ సభ : మహబూబ్ నగర్
పేరు : చల్లా వంశీ చందర్ రెడ్డి
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు : 506247

లోక్ సభ : మహబూబ్ నగర్
పేరు : మన్నె శ్రీనివాస్ రెడ్డి
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు : 154792

లోక్ సభ : పెద్దపల్లి
పేరు : వంశీ కృష్ణ గడ్డం
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు : 475587

లోక్ సభ : పెద్దపల్లి
పేరు : శ్రీనివాస్ గోమాసె
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు : 344223

లోక్ సభ : పెద్దపల్లి
పేరు : ఈశ్వర్ కొప్పుల
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు : 193356



లోక్ సభ : జహీరాబాద్
పేరు : సురేష్ కుమార్ షెట్కర్
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు : 528418

లోక్ సభ : జహీరాబాద్
పేరు : బి.బి. పాటిల్
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :482230

లోక్ సభ : జహీరాబాద్
పేరు : అనిల్ కుమార్
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు :172078

లోక్ సభ : నాగర్ కర్నూల్
పేరు : డా. మల్లు రవి
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :465072

లోక్ సభ :నాగర్ కర్నూల్
పేరు : భరత్ ప్రసాద్
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :370658

లోక్ సభ :నాగర్ కర్నూల్
పేరు : డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు :321343

లోక్ సభ : నల్గొండ
పేరు : కుందూరు రఘువీర్ రెడ్డి
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :784337

లోక్ సభ : నల్గొండ
పేరు : సైదిరెడ్డి శానంపూడి
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :224432

లోక్ సభ : నల్గొండ
పేరు : కంచర్ల కృష్ణారెడ్డి
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు :218417



లోక్ సభ : భువనగిరి
పేరు : చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :629143

లోక్ సభ : భువనగిరి
పేరు : డా. బూర నర్సయ్య గౌడ్
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :406973

లోక్ సభ : భువనగిరి
పేరు : క్యామ మల్లేష్
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు :256187

లోక్ సభ : వరంగల్
పేరు : కడియం కావ్య
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :581294

లోక్ సభ : వరంగల్
పేరు : ఆరూరి రమేష్
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :360955

లోక్ సభ : వరంగల్
పేరు : డా. మారపల్లి సుధీర్ కుమార్
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు :232033

లోక్ సభ : మహబూబాబాద్
పేరు : బలరాం నాయక్
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :612774

లోక్ సభ : మహబూబాబాద్
పేరు : కవిత మాలోతు
పార్టీ : బీఆర్.ఎస్
పోలైన ఓట్లు :263609

లోక్ సభ : మహబూబాబాద్
పేరు : ప్రొ. అజ్మీరా సీతారాం నాయక్
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :110444



లోక్ సభ : ఖమ్మం
పేరు : రామసహాయం రఘురామ రెడ్డి
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :766929

లోక్ సభ : ఖమ్మం
పేరు : నామ నాగేశ్వర రావు
పార్టీ : బీ.ఆర్.ఎస్
పోలైన ఓట్లు :299082

లోక్ సభ : ఖమ్మం
పేరు : వినోద్ రావు తండ
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :118636

లోక్ సభ : హైదరాబాద్
పేరు : అసదుద్దీన్ ఓవైసీ
పార్టీ : ఎం.ఐ.ఎం
పోలైన ఓట్లు :661981

లోక్ సభ : హైదరాబాద్
పేరు : మాధవీ లత కోంపెల్లి
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :323894

లోక్ సభ : హైదరాబాద్
పేరు : మొహ్మద్ వలీయుల్లాహ సమీర్
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :62962

# అంబేద్కర్ మొదటి ప్రధాని అయ్యుంటే!

ఇప్పుడు దేశంలో ప్రజాస్వామ్యం ఎవరికీ మునిపటిలా అర్థం కావడంలేదు. కుట్రలు, కుతంత్రాలుచేసుడు తప్ప కూర్చొని మాట్లాడుకొవడం లేదు. తిట్టుకొనుడు తన్నుకోవడం తప్ప ప్రజల కోసం ఐక్యతగా చర్చించడంలేదు. భారత దేశంపై విదేశీయులు దండయాత్రలు చేసినట్లు చిన్నప్పుడు విన్నాము. పాఠశాల సాంఘిక శాస్త్రం పాఠాలలో చదువుకున్నాము. కానీ ఇప్పుడు స్వదేశీ ప్రభుత్వాలే రాష్ట్ర ప్రభుత్వాలపై దాడులు చేస్తున్నాయి. దినదిన గండంగా రాష్ట్రాలపాలన సాగుతున్నట్లుగా ఉంది. విపక్ష ప్రభుత్వాలపై దుమ్మెత్తి పోస్తున్నాయి. తమ పార్టీ ప్రభుత్వాలున్న చోట ఎన్ని తప్పులు చేసినా మిన్నకుంటున్నాయి. మనవాడు కాకపోతే మట్టిలో కలిపేయండి అనే ధోరణి పెరిగింది. ఎన్ని సాకులు చెప్పినా 76 ఏళ్ళ భారతావనిలో ఇప్పుడు జరుగుతున్న సంఘటనలు వాటి వెనుక ఉన్నదురుద్దేశాలను తెలుసుకోలేనంత అమాయకులుఎవరూ లేరు. అధికారంకోసం ప్రజలను అడ్డగోలుగా విడగొడుతున్నారు. ప్రజాభిమానం పక్కన పెట్టి ప్రలోభాలకు గురిచేసి లోపాయకారి ప్రక్రియలతో ప్రభుత్వాలను పడగొట్టడం ద్వారా దేశం మొత్తాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నట్లు ప్రజలలో చర్చ జరుగుతున్నది.

**ప్రజాస్వామ్యానికి బిగుస్తున్న ఉరి**

భావప్రకటన స్వేచ్ఛను హరించి మతం ఆధిక్యత గల పాలనగా ఉండాలని అంతర్గత సందేశాలను తమ పార్టీ విభాగాలతో చెప్పిస్తున్నట్లు అనుమానం కలుగక మానదు. రాజులు, రాచరికాలు వద్దు, నిరంకుశులు వద్దనుకున్నాము. నియంతృత్వాలను పాతరేశాం. బానిస బతుకులు వద్దనుకుని పరాయి పాలకులను పారతోలాం. మన పాలన మనమే చేసుకుంటున్నాం. సొంత రాజ్యాగాన్ని రాసుకున్నాం, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యాన్ని ప్రతిష్ఠించుకున్నాం. ఇప్పుడు మన పాలన మనదే, మన బాగోగులు మనవే, మన బాధ్యత మనదే. నేడు నిరంకుశం, నియంతృఎత్వం పెరిగిపోయి మన వాళ్లే మనల్ని అణచివేస్తుంటే, మనవాళ్లే మనల్ని దోపిడీ చేస్తుంటే, ఉపాధి గల్లంతు చేసి,ధరలు పెంచి జీవితం దుర్భరం చేస్తుంటే, కులం,మతం మత్తులో ముంచుతుంటే, మనం నిర్మించుకున్నఅతి పెద్ద ప్రజాస్వామ్యానికి ఉరి బిగిస్తుంటే, రాజ్యాంగాన్ని కాలరాస్తుంటే ఇప్పుడు ఎవరిని నిందించాలి? ఎవరిని బాధ్యులను చేయాలి ? ఒక ప్రక్కన రాజ్యాంగాన్ని మార్చడం అనే అంశం కొంతకాలంగా వార్తలలో నలుగుతుంది. ఈ పార్లమెంటు ఎన్నికలలో ఈ వార్త మరింత వేడిని పెంచిందనే చెప్పాలి. దీనితో ముడిపడి ఉన్నరిజర్వేషన్ల రద్దు తేనేతుట్టెను మళ్లీ కుదిపినట్టయింది . రాజ్యాంగాన్ని మారుస్తాం! అన్న ప్రచారంతోనే ఈ సమస్యకు బీజం పడింది. ఎస్సీ., ఎస్టీ., బీసీ., ఓ బి సి. తదితర వర్గాలకు భారతరాజ్యాంగం కల్పించిన హక్కు ప్రమాదంలో పడుతుందనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. ఒక్కమాటలో చెప్పాలంటే రాజ్యాంగాన్ని మార్చడం అంటే, డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలతో ఢీకొట్టడమే కాగలదు. ఇది అంత ఆశా మాషీ వ్యవహారం కాదు. ప్రస్తుతం రాజకీయ పార్టీల ముందున్న అతి పెద్ద సవాలు . పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఈ అంశంపై, రాజకీయ పార్టీలుతమ వైఖరిని తక్షణం స్పష్టం చేయాల్సిన పరిస్థితి అనివార్యమైంది.

**బీజేపీని నమ్మని ప్రజలు**

రాజ్యాంగం రద్దు విషయం కీలకమైనందున ఈ సమస్య జాతీయ ప్రాధాన్యతను సంతరించుకున్నది . ఈ విషయంపై కేంద్రంలో అధికారంలో ఉన్న... పార్టీ అధినాయకత్వం రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, రాజ్యాంగాన్ని మార్చమని ప్రకటిస్తుంటే, క్రింది స్థాయి మంత్రులు, వివిధ పదవుల్లో ఉన్నవారు రాజ్యాంగాన్ని మారుస్తాం, రిజర్వేషన్లు తొలగిస్తాం అంటున్నారు. అప్ కే బార్ 400 ఎంపీ సీట్లు అని బిజెపి కోరింది. కానీ భారతదేశ ప్రజలు ఎన్డీఏకు 293. ఇండియా కూటమికి 233. ఆప్ కీ బార్ చార్సో పార్ నినాదాన్ని భారత దేశ ప్రజలు బిజెపికి చావు తప్పి కన్నులుట్టబోయినట్టుగా అయ్యింది. వాస్తవానికి మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి ముప్పు తెచ్చిపెడుతున్నదనే అభిప్రాయం ఏర్పడటం వల్లనే ప్రజలలో పెద్దభాగం ఆయనకు వ్యతిరేకంగా ఓటేయాలనే గట్టి వైఖరికి వచ్చారు. ఇక మన దేశ భద్రత, స్వేచ్ఛలను. స్వాతంత్రాలను మౌలికంగా గుర్తించి . వానిని ప్రాథమిక హక్కులుగా గ్యారెంటీ చేశారు. వాక్ స్వాతంత్రం. భావ స్వేచ్ఛ స్వాతంత్రం. చట్టం ముందు అందరూ సమానులే అనే హక్కు ఉన్నత విద్యా ప్రభుత్వ ఉద్యోగాలను సమానపు హక్కులను రాజ్యాంగం కల్పించింది. ఇవి కల్పించాల్సిన బాధ్యత భారత దేశ ప్రభుత్వ ప్రధానమంత్రి బాధ్యత.

**ఇక అసలు విషయానికి వద్దాం:**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అత్యంత ప్రతిభావంతుడు. విజ్ఞాన ఖని, మానవ జీవన ప్రమాణాలు పెంచటానికి, సమాజ శ్రేయస్సుకు, అవసరమైన జ్ఞాన సంపదను ఆయన అందించారు. పుస్తక రచన, వ్యాసాలు, రాజకీయ ఉపన్యాసాల ద్వారా ఆయన తన భావాలను విస్తరింపజేశారు. అంటరానితనానికి, కులవివక్షకు గురై, మానవ మర్యాదకు దూరమైన కోట్లాది భారతీయులను సమాయత్తపరచి, ఉద్బోధనలు చేసి, చైతన్యపరిచి, సమానత్వం కోసం పోరాటంచేసి భారతీయ సమాజంలో ఒక నూతన సామాజిక విప్లవాన్ని తీసుకు వచ్చారు.

**గాంధీజీ మెచ్చిన అంబేద్కర్**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యుగకర్త. జ్ఞానాన్ని ఆర్జించటమే కాదు, దాన్ని సమాజ ప్రయోజనానికి ఉపయుక్తం చేశారు. రాజ్యాంగ రచనపై తనదైన శైలిలో ప్రగాఢమైన తాత్విక ముద్రను వేశారు. మనిషిని మనిషిగా చూడటం నేరమనే అమానవ మను స్మృతిని తోసిపుచ్చుతూ అంటరానితనం రద్దును రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ద్వారా సాధించాలని అంబేద్కర్ స్వప్నించారు. ఈ విశ్వజనీన దార్శనికుడు మనిషి జీవితం జ్ఞాన స్రవంతిగా సాగాలన్నారు. నిజాయితీ, వివేకవంతమైన ఆలోచన, సమాజహితమైన కార్యక్రమంతో ఆయన జీవించారు. ఇక జీవిత పర్యంతం మేథస్సునంతా కూడగట్టుకుని దళిత జనోద్ధరణకి కృషిసల్పిన మహానుభా వుడు డాక్టర్ అంబేద్కర్.మహాత్మా గాంధీ సైతం అంబేద్కర్ లేవనెత్తిన కుల సమస్యను నిజాయితీగా అంగీకరించారు. 1931లో ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో గాంధీ మాట్లాడుతూ అంబేద్కర్ అంటే తనకు చాలా గౌరవమని, ఆయన లేవనెత్తిన ప్రశ్న న్యాయమైనదని అన్నారు. 1933లో 'హరిజన్' పత్రిక మొదటి సంచికలో అంబేద్కర్ కుల సమస్యపై వెల్ల డించిన అభిప్రాయాలను ప్రచురించారు. 1934లో కరాచీ విద్యార్థులతో మాట్లాడుతూ అంబేద్కర్ ఔన్న త్యాన్ని శ్లాఘించారు. అంబేద్కర్ విదేశాల్లో స్థిరపడి ఉంటే మంచి సౌకర్యవంతమైన జీవితం జీవించేవాడని, కానీ దళిత బహుజనుల కోసం ఆయన దేశంలోనే ఉండి వారి పక్షాన పోరాడుతున్నారని అన్నారు. అంబేద్కర్ పుట్టిన కులంలో తాను పుట్టి వుంటే ఆయన కన్నా ఎక్కువ రాసేవాడినని 1936 లో మహాత్ముడన్నారు. అంబేద్కర్ వాక్పటిమకు ప్రభావితమైన గాంధీ కాం గ్రెస్ లో 'హరిజన్ సేవక్ సంఘ్'ను స్థాపించారు. దీనిలో దళితులు, దళితేతరులు కలిసి అస్పృశ్యతా నివారణ కోసం పనిచేయాలని నిర్దేశించారు. ఈ విధంగా చూస్తే భారత సామాజిక ముఖచిత్రం మీద అంబేద్కర్ గళం వినిపించాకే దళితుల సమస్యలను జాతీయోద్యమ నాయకులు, వివిధ సంఘాలు చర్చిం చడం ప్రారంభమయింది. గాంధీ, అంబేద్కర్లు తాత్విక రంగంలో పోరాటం చేస్తూనే దేశ సామాజిక రుగ్మతల నిర్మూలనకు తాము నమ్మిన సిద్ధాంతాలతో పని చేశారు. గాంధీ కులసమస్య పరిష్కారానికి హిందూ మతంలోని సంస్కరణ వాదాన్ని ఆశ్రయించేవారు. 1920లో అస్పృశ్యతా నిర్మూలనకే ప్రాధాన్యతనిచ్చిన మహాత్మా గాంధీ ఆలోచనలు 1946 నాటికి కులనిర్మూలన జర గాలనే దిశగా కానీ జరగలేదు. అంబేద్కర్ దృష్టిలో మతం మనిషి సేవలో తరించాలి. మనిషి మతం సేవలో బానిసకారాదు. అంబేద్కర్ మరణాంతర సంతాప తీ ర్మానంలో నెహ్రూ పేర్కొన్నట్లుగా హిందూ సమాజం లోని అన్ని దాష్టీకాలకు, వెలివేతలకు, అణచివేతలకు సర్వశక్తులను ఎదురొడ్డి పోరాటం చేసిన ధీశాలి అంబేద్కర్.

**బహిష్కృత్ భారత్ పత్రిక ప్రారంభం**

అంటరానివారు, వారి చరిత్రలో ప్రథమంగా తమకంటూ ఒక స్వంత గొప్ప నాయకుడి నాయకత్వంలో తమ హక్కుల పోరాటం కోసం నడుంకట్టి ముందుకు నడిచారు. అణచివేతకు గురైన తరగతుల ప్రజల సమస్యలు, సమానహక్కుల సాధన కోసం, సమాన అవకాశాల సాధన కోసం, చట్టసభలో సీట్ల రిజర్వేషన్ ద్వారా ప్రాతినిధ్యం పొందటానికి ప్రత్యేక ఓటర్ల బృందం ఏర్పాటుకు ప్రభుత్వ ఉద్యోగాలలో పదవుల రిజర్వేషన్ల కోసం కృషి చేయడం ద్వారానే పరిష్కరించబడతాయనీ, ఆ లక్ష్యసాధన కోసం తను ఈ ప్రజల నేపథ్యంతో ముందుకు సాగగలననీ నమ్మకం కలిగింది ఆయనకు. "బహిష్కృత్ భారత్" పేరుతో డాక్టర్ అంబేద్కర్ మరొక వక్ష పత్రికను ప్రారంభించారు.

సాంఘిక సమానత్వం గురించి ప్రజలలో అవగాహన కల్పించటం కోసం, ఆయన "సమాజ్ సమతా సంఘ్" పేరుతో ఒక సంస్థను స్థాపించి, కులాంతర వివాహాలను ప్రోత్సహించారు. కులాంతర బంతి భోజనాల నిర్వహణల ద్వారా ప్రజలలో సామాజిక స్పృహను జాగృత పరిచే ప్రయత్నం చేశారు.

**అంబేద్కర్ - గాంధీజీ మధ్య మనస్పర్ధాలు**

1925లో సైమన్ కమిషన్ భారతదేశానికి వచ్చినప్పుడు డాక్టర్ అంబేద్కర్, షెడ్యూల్డ్ కులాల వారికి రిజర్వేషన్ మరియు ఉమ్మడి ఎలక్టోరేట్ ద్వారా ఆశించిన ప్రయోజనాన్ని సాధించే ప్రాతినిధ్యంను కల్పించవలసిన ఆవశ్యకతను గురించి గట్టిగా స్పష్టం చేశారు. 1930, 1931 మరియు 1932లలో జరిగిన రౌండ్ టేబిల్ సమావేశాలలో, డాక్టర్ అంబేద్కర్, భారతదేశ స్వాతంత్ర్యం కోసం, షెడ్యూల్డ్ కులాలకు రాజకీయ హక్కుల కోసం కూడా వాదించి, చారిత్రక పాత్రను పోషించారు. ప్రథమ రౌండ్ టేబిల్ సమావేశంలో భారతదేశానికి స్వాతంత్ర్యం కోరుతూ చేసిన ఉపన్యాసాన్ని ప్రశంసించిన యావత్ జాతీయ పాత్రికేయ వర్గం ఆయన దేశభక్తికి నివాళులను అర్పించారు. గాంధీజీ, డాక్టర్ అంబేద్కర్ దేశభక్తిని కొనియాడుతూ, ఆయనను శ్రేష్టమైన దేశభక్తుడి'గా అభివర్ణించారు. కాని, అదే రెండవ రౌండ్ టేబిల్ సమావేశంలో ఈ నాయకులు ఇద్దరి అభిప్రాయాలు పరస్పర విరుద్ధంగా నిలిచాయి. గాంధీజీ షెడ్యూల్డ్ కులాల సమస్య అన్నది ఒక సాంఘిక సమస్యగా వెల్లడించగా, డాక్టర్ అంబేద్కర్, ఆ సమస్యపట్ల గాంధీజీ యొక్క దృక్పథం మరియు అభిప్రాయాలను ఖండించారు. షెడ్యూల్డ్ కులాల యొక్క సమస్య అన్నది రాజకీయ పరమైనదనీ, ఆ సమస్య పరిష్కారం చట్టసభలో స్థానాల రిజర్వేషన్ ద్వారానే జరుగుతుందనీ, అందుకోసం అధికారికంగా కోరటమే కాకుండా, వారి యొక్క ఎంపిక ఒక ప్రత్యేక ఎలక్ట్రోరేట్ ఎన్నుకొనే రీతిగా వుండాలని ఆయన కోరారు.రెండవ రౌండ్ టేబిల్ సమావేశంలో డాక్టర్ అంబేద్కర్ ఇచ్చిన ఉపన్యాసం, ఆయన పోషించిన పాత్రల యొక్క అద్భుత ప్రభావం బ్రిటిష్ ప్రధానమంత్రిపైన, అతడి సహ అధికారులపైనా ప్రసరించింది. ఆయన ప్రయత్నం కృషి ఫలించి, ఫలితంగా భవిష్యత్ చట్టసభలో షెడ్యూల్డ్ కులాల వారికి చట్టసభలో స్థానాలకి రిజర్వేషన్ మరియు వారి కోసం ఒక ప్రత్యేక ఎలక్టోరేట్ ఏర్పాటు చేయనున్నామన్న ప్రకటనతో అసంతృప్తికి నిరాశకు లోనైన గాంధీజీ, అమరణ నిరాహారదీక్షను మొదలు పెట్టాడు.

డాక్టర్ అంబేద్కర్ మరియు భారతదేశంలోని షెడ్యూల్డ్ కులాలవారు గాంధీజీ యొక్క ఈ చర్యను అవమానంగా భావించి బాధపడ్డారు. గాంధీజీ నిరాహారదీక్ష, షెడ్యూల్డ్ కులాల వారి హక్కులను, ప్రయోజనాలను వ్యతిరేకించేదిగా వున్నదని డాక్టర్ అంబేద్కర్ స్పష్టంగా చెప్పారు. గాంధీజీ నిరాహార దీక్షను డాక్టర్ అంబేద్కర్ ఖండిస్తూ అది ద్వేషభావంతోను, దుర్బుద్ధితో కూడినదిగాను, తప్పు అభిప్రాయంతో కూడినదిగాను, అణగద్రొక్కబడిన తరగతుల వారి హక్కులకు నష్టం కలిగించేదిగాను వున్నదనీ అందువల్ల ఆయన గాంధీజీని "ఆయన అటువంటి నిరాహార దీక్షను అస్పృశ్యతా నివారణ కోసం ఎందుకు చేపట్టలేదు? ముస్లిమ్లు, సిక్కులు ప్రత్యేక ఎలక్ట్రోరేట్లు కలిగివుండగా కలుగని బాధ, బ్రిటిష్ ప్రభుత్వం చేత షెడ్యూల్డ్ కులాలకు ప్రత్యేక ఎలక్టోరేట్ కల్పించబడిన సందర్భంలో గాంధీజీకి కలగటం అన్నది ఎంతవరకు ఔచిత్యం?" అని ప్రశ్నించారు. భారతదేశంలోని అణచివేతకు గురైన తరగతుల ప్రజలు ఏకకంఠంతో గళమెత్తి డాక్టర్ అంబేద్కర్కు తమ మద్దతును ప్రకటిస్తూ షెడ్యూల్డ్ కులాల వారికి ప్రత్యేక ఎలక్టోరేట్ను కల్పించటంపట్ల గాంధీజీ యొక్క అభిప్రాయాన్ని ఖండించారు. 21వ శతాబ్ది ప్రారంభంలో దేశంలోని ప్రతికులం స్పష్టంగా చెప్పాలంటే ప్రతి ఉపకులం ఐడెంటిటీ ఉద్యమాలు చేస్తున్నాయి. తమ ఉనికి ప్రకటన కోసం సిద్ధమయ్యాయి. దేశంలో కుల సమస్య ఉన్నంత కాలం కొన్ని క్రింది కులాలు కొన్ని పై కులాలు ఉండడం అనివార్యం. కులాల మధ్య ఒక ప్రజాస్వామిక సహ కారంతో కూడిన సమన్వయం వుండాలి. పరస్పర గౌరవం అవసరం. గాంధీ చేతిలో భగవద్గీత, అంబే ద్కర్ చేతిలో భారత రాజ్యాంగం కుల సమస్యపై మనల్ని ప్రశ్నిస్తుంటాయి. అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన' ప్రతి భారతీయుడిని వేలెత్తి చూపే నైతిక ప్రశ్న. అంబేద్కర్ జీవితాంతం గాంధీని, కాంగ్రెస్ను ప్రశ్నిస్తూనే ఉన్నారు. ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా' అనే ప్రముఖ మ్యాగజైన్ 1950 జనవరిసంచికలో అంబేద్కర్ ప్రధా నిగా ఉండాలని మహాత్మా గాంధీ అభిలషించారనే కథనాన్ని ప్రచురించింది. అది వాస్తవరూపం దాల్చి వుంటే భారత దేశ రూపురేఖలు మారి భారత్ ఒక ఎదిగి జగద్గురువుగా విరాజిల్లేది. ఇటీవల కొందరు భారత్ మొదటి ప్రధానిగా సర్దార్పటేల్ అయివుంటే చర్చను పెట్టారు. కానీ ఒకసారి వాళ్లు మనసుపెట్టి అత్యంత ప్రతిభావంతుడు, పరిపాలనా దక్షుడైన అంబేద్కర్ భారత ప్రథమ ప్రధాని అయి వుంటే అనేచర్చ చేస్తే మన దేశానికి మేలు జరిగి ఉండేది.



## అంబేద్కర్‌పై భక్తా..? ఫొటోలపై ప్రేమా..?

రాజకీయాలకోసం రాజ్యాంగాన్ని బలిపెట్టే ప్రభువుల అధికార లాలసత్వం కోసం ప్రజలు ప్రతిసారీ నష్టపోతూనే ఉన్నారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నీతిని, స్ఫూర్తిని మరిచిపోయే పాలకులు రాజ్యాంగ నిర్మాత జయంతిని వర్ధంతిని ఘనంగా జరుపుకుంటూనే ఉంటారు. లక్షల రూపాయలు వెచ్చించి పత్రికల్లో పూర్తిపేజీ ప్రకటనలు ఇస్తారు. అందులో అంబేద్కర్ ఫొటోకన్న గొప్పగా, అందమైన రంగుల్లో తమ ఫొటోలు కూడా వేసుకుంటారు మహానుభావులు. అంబేద్కర్ చెప్పిన అందమైన పాలనా సూత్రాలు, కొటేషన్లుగా ప్రచురిస్తారు. ఆయన విగ్రహాన్ని పాలతో కడిగి తుడిచి పూలమాలలు వేస్తారు. కెమెరామన్ ఫొటో తీసి దాకా ఆగుతారు. మంచి ఫొటోకు వీలుగా అంబేద్కర్ విగ్రహానికి పుష్పాభిషేకం చేస్తూ ఆయనను కాకుండా కెమెరాను చూస్తూ ఉంటారు. మరునాడు అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తూ వీడియో క్లిప్ అన్ని టీవీ మాధ్యమాల్లో రావడానికి, ఫొటో పత్రికల్లో బంధించడానికి చాలా చిత్తశుద్ధితో, భక్తితో కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఎంత భక్తి? ఎవరిమీద? ఒకరోజు మురిపం లాగా మామ అని పిలుస్తారు మన బడా రాజకీయ నాయకులు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి రాయడం ఒకింత కష్టసాధ్యమైనదే. అయినప్పటికీ, భార తీయ సమాజంలో పుట్టిన ఆ మహా విప్లవం పేరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. 134 ఏళ్ల తరువాత... దాదాపు ఈ 142కోట్ల మహా భార తానికి బాబాసాహెబ్ రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు. ఈ దేశ గతిరీతులకు విధాత. నేటికీ ఆయనే మన సామాజిక పథ నిర్ణేత. కులం పునాదులను పెకలించాలని పిడికిలెత్తిన సామాజిక విప్లవకా రులకు మహోపాధ్యాయుడు. దేశంలో అణగారిన కోట్లాది ప్రజలకు న్యాయం అందించే గొంతుక. ఆ ప్రజల చైతన్యాన్ని శాసిస్తున్న నడిపిస్తున్న, విప్లవింప చేస్తున్న మరణం లేని ప్రవక్త. మన బడ్జెట్లకూ, ఆర్థిక విధానాలకూ నిత్య నిర్దేశకుడు అంబేద్కరే. ఈ దేశ రాజకీయ రంగాన్ని శాసిస్తున్న మహాశక్తి. ఆయన రాసిన ప్రతి అక్షరం. పలికిన ప్రతి మాటా ఈ దేశానికి ఒక సందేశం.

> “ డాక్టర్ అంబేద్కర్ రాజకీయ నాయకుడు, న్యాయశాస్త్ర కోవిదుడు, రాజ్యాంగ నిపుణుడు, జ్ఞానపిపాసి అయిన విద్యాధికుడు. దళితవర్గాల బహుజనుల పక్షాన పోరాడిన ధీరుడు. ఇన్ని విశిష్ట లక్షణాలను కలబోసిన అరుదైన వ్యక్తిత్వం కల అంబేద్కర్ స్మృతి, పీడిత జనుల మనోఫలకాలపై కలకాలం నిలిచివుంటుంది. అంబేద్కర్ గురించి శ్రీ జోకిమ్ అల్వా ఇలా అంటారు "అంబేద్కర్ గొప్ప పండితుడు. నిండైన విగ్రహంతో అందుకు తగిన నిశితమైన బుద్ధితో ఆయన ఎప్పుడైనా, ఎక్కడికైనా, ఏ చోటనైనా చొచ్చుకు పోగలరు."



## రాజ్యాంగ వ్యవస్థ ఉన్నంతకాలం అంబేద్కర్ మనతోనే..

రాజ్యాంగ రచనాసంఘం చైర్మన్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని రచించారు. నేడు దేశంలో పాలకులకు ఎదురవుతున్న సమస్యల పరి ష్కారానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే శరణ్యం. వివిధ భాషలు, కులాలు, మతాలు ఐక్యంగా కలగలసి ఒక దేశంగా వారిరువురి హక్కులకు రక్షణ పొందుతున్నాయంటే అంబేద్కర్ విరచిత రాజ్యాం గమే రక్షణ కవచం. అన్ని మతాలు, కులాలు ఒక్క గొంతుకగా కలిసి ఉండటానికి భారత రాజ్యాంగమేస్ఫూర్తి... ఇది అంబేద్కర్ తాత్త్వికత, దూరదృషికి నిదర్శనం. దేశంలో రాజ్యాంగ వ్యవస్థ ఉన్నంతకాలం అంబేద్కర్ మనతో ఉంటారు. భారతదేశం లౌకికతత్వంలోనే ప్రగతిపథంలో ముం దుకు వెళుతుందని నమ్మిన వ్యక్తి ఆయన. షెడ్యూల్డ్ కులాల వారికి సమాన హక్కులను కల్పించటం కోసం, వారికి సామాజిక న్యాయం చేకూర్చటం కోసం డాక్టర్ అంబేద్కర్ జరిపిన పోరాటంలో, ఈ రెండు సత్యాగ్రహాలు, ఒక నూతన శకానికి తెరతీసిన ప్రసిద్ధ సంఘటనలు. ఈ రెండు సత్యాగ్రహాలు సాధించిన విజయంతో, భారతదేశంలోని సామాజిక న్యాయ ఉద్యమ చరిత్ర పుటలలో డాక్టర్ అంబేద్కర్, ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. షెడ్యూల్డ్ కులాల వారు ఎదుర్కొంటున్న కష్టాలను గురించి సమర్థవంతంగా గళం విప్పి మాట్లాడటమే కాకుండా, వాటిని సమర్థవంతంగా తగ్గింపజేశాడు కూడా. ఆయన. ఆ సమయంలో మిలియన్ల కొలదీ అణచివేతకు గురైన తరగతులవారు తన వెనక నిలవటంతో, తను ఏవిధమైన పోరాటాన్నైనా కొనసాగించి గెటవగలనన్న విశ్వాసం కలిగింది ఆయనకు. స్వేచ్ఛ అన్నది ఎన్నడూ కూడా ఒక బహుమతిగా లభించలేదు. దాని కోసం పోరాడాలి అన్న బృహత్తరమైన సార్వత్రిక సూత్రాన్ని డాక్టర్ అంబేద్కర్ వారికి బోధించారు. స్వీయ అభ్యుదయమన్నది ఇతరుల అనుగ్రహంతో సాధించుకొనేది కాదు, అది తమ స్వంత పోరాటంతో, త్యాగాలతో సంపాదించుకోవలిసింది. ఆయన అణగద్రొక్కబడిన తరగతుల వారికి, అస్పృశ్యత, బానిసత్వంల నుండి విముక్తి కోసం, పౌర హక్కులను పొందటం కోసం, సమాన హక్కులను అవకాశాలను సాధించుకోవటం కోసం తద్వారా అభివృద్ధి చెందటం కోసం అహింసాత్మక ఉద్యమానికి సంసిద్ధులు కావాలని ప్రేరణనిచ్చారు.



- మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్ సత్తా పార్టీ, రాష్ట్ర అధ్యక్షుడు
ఫోన్ :9550844433



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ కార్యవర్గం అభినందనలు

**విశ్వంభర, హైదరాబాద్ జూన్ 5:** పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ సాధించిన ఫలితాలపై హర్షం వ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీపీసీసీ కార్యవర్గం బుధవారం అభినందించింది. గతంలో మూడు పార్లమెంట్ స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 8 స్థానాలకు చేరుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా..., ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కృషి ఫలితంగానే కాంగ్రెస్ 8స్థానాలు గెలుచుకుందని సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎంపీ అభ్యర్థి మల్లు రవి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, ఫహీం ఖురేషీ, ఈరవత్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



**విశ్వంభర, చింతపల్లి జూన్ 06:** హైదరాబాద్ – నాగార్జునసాగర్ ప్రధాన రహదారి చింతపల్లి మండల కేంద్రంలో నిర్మించిన శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం 17వ (సప్తదశమ) వార్షికోత్సవాలకు ఆలయం ముస్తాబైంది. ఈ నెల 07 నుంచి 09వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షికోత్సవాల్లో భాగంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. చింతపల్లిలో భక్త చింతామణిగా వెలసి భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా సాయిబాబా భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఈ ఆలయంలో భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిత్యం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. షిరిడి సాయిబాబా 17వ వార్షికోత్సవంలో భాగంగా వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం, సీతారాముల కళ్యాణం, లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం, శ్రీ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాలు, సాయి బాబా సహస్ర నామ పారాయణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు ఆలయ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**- మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు**

**విశ్వంభర, మెట్పల్లి జూన్ 5:** క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయని, ప్రతీ ఒక్క వ్యక్తి ఏదైనా ఒక క్రీడను ఎంచుకోవాలని మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం మెట్ పల్లి మినీ స్టేడియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫోటోగ్రాఫర్ల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలతో సహా చదువుతున్న యువత యువకులతో పాటు ప్రతిఒక్కరికీ క్రీడాలు ఎంతో ఉల్లాసం, ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. అనంతరం టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ ప్రారంభించిన డీఎస్పీ బ్యాటింగ్ చేసి అందరినీ ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఎస్ఐ చిరంజీవి మెట్పల్లి కెమెరా క్లబ్ గౌరవ అధ్యక్షుడు గుజ్జేటి శ్రీనివాస్ అధ్యక్షుడు పెరంబుజూర్ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రాజారపు గంగరాజు, ఉపాధ్యక్షులు పిట్ల రాంప్రసాద్ కోశాధికారి చిలువేరి మహేష్ గౌడ్, పట్టణ ఫోటోగ్రాఫర్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# 12 నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**విశ్వంభర, హిమాయత్నగర్ జూన్ 5:** హిమాయత్నగర్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానాలు (టీటీడీ) శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం బాలాజీ భవన్ 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఏఈఓ రమేశ్‌బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలయం లోకల్ అడ్వయిజరీ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు వైటీవీ త్రినాథ్‌బాబుతో కలిసి ఆయన బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 12వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ బ్రహోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 13వ తేదీ ఉదయం ధ్వజారోహణం ఆ తరువాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు, రాత్రి 8 గంటలకు శ్రీహనుమంత వాహనంపై ఊరేగింపు కొనసాగుతుందని, 14వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనంపైన స్వామివారి ఊరేగింపు జరుగుతుందని తెలిపారు. న్నవన తిరుమంజనం, రాత్రి 8 చంద్రప్రభ వాహనంపై స్వామివారి ఊరేగింపు వైభవంగా జరుగుతందన్నారు. 15వ తేదీ ఉదయం 8 గంటలకు గజవాహనంపై స్వామివారి ఊరేగింపు, 10 గంటలకు శాంతి కళ్యాణం, రాత్రి 8 గంటలకు గజవా హనంపై స్వామివారి ఊరేగింపు కొనసాగుతుందని, 16వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీవారి రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు రాత్రి 8 గంటలకు అశ్వవాహనంపై స్వామివారి ఊరేగింపు, 17వ తేదీ 9.30 గంటలకు మహాపూర్ణాహుతి, 10.30 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 6 గంటలకు శ్రీవారికి వుష్పయాగం, రాత్రి 9 గంటలకు ధ్వజారోహణం జరుగుతాయని ఆయన వివరించారు. ప్రతి రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు స్వామివారికి సుప్రభాతం, తోమాల, ఆరాధన, సహస్రనామార్చన, ప్రథమ గంట, హవన నిర్వహణ, ద్వీతీయ గంట, భక్తులకు సర్వదర్శనం ఆనంతరం ఆలయం శుద్ధి, సర్వదర్శనం, శుద్ధి, తృతీయ గంట, సేవా, పూర్ణాహుతి, బలిహరణ, రాత్రి 9.30 గంటలకు స్వామివారి ఏకాంత సేవా జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వారి కృవకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

**విశ్వంభర, హైదరాబాద్ జూన్ 5:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి విజ్ఞప్తి చేశారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తన నివాస ఆవరణలో మంత్రి పొన్నం మొక్కలు నాటారు. అనంతరం రాబోయే తరాన్ని ఆరోగ్యంగా రక్షించుకోవాలన్నా.., మనం పీల్చే శ్వాస స్వచ్ఛంగా రావాలన్న ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి వృక్షంగా మారే విధంగా బాధ్యత తీసుకోవాలని పిలుపు నిచ్చారు. పిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్ళు పోసే విధంగా అలవాటు చేయాలన్నారు. మనం మన పర్యావరణాన్ని రక్షించుకుంటే అది మనల్ని రక్షిస్తుందన్నారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని ఆవేదన చేందారు. తెలంగాణ ప్రతి బిడ్డా ఈ రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపి పర్యావరణాన్ని రక్షించుకొని కలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందామని విజ్ఞప్తి చేశారు.



# డీకే అరుణకు షాద్‌నగర్ బీజేపీ నాయకుల శుభాకాంక్షలు

**విశ్వంభర, షాద్‌నగర్ జూన్ 5 :** రాబోయే రాజకీయ భవిష్యత్ భారతీయ జనతా పార్టీ దేనని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్‌లో ఘన విజయం సాధించిన డీకే అరుణను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. వారితో పాటు దేపల్లి అశోక్‌గౌడ్, అముడా పురం నర్సింహా, వంశీ కృష్ణ, ప్యాట అశోక్, మోటే శ్రీనివాస్, చెట్ల వెంకటేష్ మల్చలం మురళి, హరీభూషణ్ పటేల్, శ్రీనివాస్ చారి, పుట్నాల సాయి కుమార్, హరీష్, పల్లె హన్మంత్, శ్రీకాంత్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అన్నదానం

**విశ్వంభర, షాద్‌నగర్ జూన్ 5:** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో చెస్ అకాడమీ నిర్వాహకుడు జగన్ జన్మదిన సందర్భంగా పట్టణ కేంద్రంలోని అన్నపూర్ణాలయం శ్రీ రామలింగేశ్వర సహకార సమితి సహకారంతో బుధవారం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జర్నలిస్టుల మిత్ర బృందంతో కేకు కట్ చేసి ఘనంగా వేడుకలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తమకు ఉన్న సంపదనలో కొంతైనా నిరుపేదలకు చేయుతగా నిలవాలని తపన పడే వ్యక్తి జగన్ అని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్, బాలరాజు గౌడ్, రమేశ్, బ్రాహ్మయ్య, జర్నలిస్టులు సోహెల్, శ్రీకాంత్, ఎస్పీ బాలు, అహ్మద్, కార్తీక్ సాగర్, మురళీ, గిరిబాబు, శేఖర్ గౌడ్, మల్లేశ్, అవుల రమేశ్, రాజు నాయక్ పాల్గొన్నారు.



ప్రముఖ కవి, తెలంగాణా రాష్ట్ర గీతం రచయిత డా. అందెశ్రీ బుధవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా డా.అందెశ్రీని శాలువా, పుష్ప గుచ్ఛంతో సీఎస్ సత్కరించారు. తానూ రచించిన పలు పుస్తకాలను అందెశ్రీ సీఎస్ శాంతి కుమారికి అందజేశారు. - విశ్వంభర, హైదరాబాద్



# మాదిగల జనసభ పోస్టర్ ఆవిష్కరణ

**విశ్వంభర, హైదరాబాద్ జూన్ 5:** హైదారాబాద్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు, తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా. పిడమర్తి రవి అధ్యక్షతన మాదిగల జనసభ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ.. మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జూన్ 7 నుంచి జరుగుతున్న మాదిగల జనసభను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ మరియు అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులను కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వక్కలగడ్డ చంద్ర శేఖర్, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గద్దే యాదయ్య, డా. బీఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గజ్జెల్లి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించాలన్నా.. దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యం

**- కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ స్టేట్ సెక్రటరీ కొదుమూరి దయాకర్ రావు**



**విశ్వంభర, ఖమ్మం జూన్ 5:** ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో చరిత్ర సృష్టించాలన్నా... దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కొదుమూరి దయాకర్ రావు అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన రామసహాయం రఘురాం రెడ్డి దాన్ని నిరూపించారని వారికి ఆయన అభినందనలు తెలియజేశారు. విజయం సాధించడంపై దుమూరి దయాకర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం లోక్ సభ చరిత్రలో ఇప్పటి వరకు ఎవరికీ ఇవ్వని మెజారిటీని ఆర్‌ఆర్‌ఆర్ కు అందించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణమన్నారు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని మరోమారు ప్రజలు నిరూపించారని కొనియాడారు. 4,67842 ఓట్ల మెజారిటీతో చరిత్ర సృష్టించి ప్రజలంతా ఏం కావాలని కోరుకుంటున్నారో.. వారి పక్షాన ఢిల్లీలో ఆర్‌ఆర్‌ఆర్ తన వాణిని వినిపిస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్త హఠాన్మరణం



**విశ్వంభర, మెట్పల్లి జూన్ 5:** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామానికి చెందిన గోల్కొండ తుక్కన్న(80) అనే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త గుండె పోటుతో మృతి చెందారు. వివరాల్లో కెళ్తే.. గోల్కొండ తుక్కన్న 2001లో టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్గీయ కేవీ రాజేశ్వరరావుతో కలిసి పార్టీలో చేరారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతున్నారు. ఉద్యమ సమయంలో జిల్లావ్యాప్తంగా కేసీఆర్ నిర్వహించే ప్రతీ బహిరంగ సభకు హాజరయ్యేవారు ఉద్యమ సమయంలో ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేవారు. నిన్న రాత్రి ఎంపీ ఎన్నికల ఫలితాలను టీవీల్లో చూసి బీఆర్ఎస్ పార్టీ ఓటమి జీర్ణించుకోలేక బెంగ పెట్టుకున్నాడు. దీంతో కలత చెందిన తుక్కన్న రాత్రి సమయంలో గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు కుటుంబీకులు గ్రామస్తులు తెలిపారు. ఆయన మరణ వార్త తెలిసి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తీవ్ర సంతాపాన్ని ప్రకటించి, తక్షణ సహాయంగా బాధిత కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు మండల నాయకులతో పంపించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు.



## నీట్‌లో వెల్దండ విద్యార్థినికి ర్యాంకు

**విశ్వంభర, ఆమనగల్లు జూన్ 5:** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ చారి కూతురు హాసిని వైద్య విద్య ప్రవేశ పరీక్షలో 531 మార్కులతో అర్హత సాధించింది. హాసిని ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు అరబిందో హైస్కూల్లో ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు వట్టెం నవోదయ పాఠశాలలో, ఇంటర్ హైదరాబాదులోని చైతన్య కాలేజీలో చదివింది. నీట్‌లో ర్యాంకు సందర్భంగా గ్రామస్తులు, తల్లిదండ్రులు హాసినిని అభినందించారు.



## తెలుగు తల్లి విగ్రహానికి ముసుగు తొలగించేది ఎప్పుడో..?

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం)జూన్ 05 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కానీ మండల కేంద్రంలోని రాయిగిరి – మోత్కూర్ మెయిన్ రోడ్డు తిమ్మాపూరం ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణకు నోచుకోలేదు. దశాబ్ది ఉత్సవాల్లో నైన తెలంగాణ తల్లికి కప్పిన ముసుగు తొలగించవలసి ఉన్నా.. ప్రజాప్రతినిధులకు, నాయకులకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వెల్లివిరుస్తున్నాయి. ఈ రోడ్డు మీద ప్రయాణిస్తున్న ప్రయాణికులు, ప్రజలు తెలంగాణ తల్లి విగ్రహనికి ఉన్న ముసుగు తొలగించాలని కోరుకుంటున్నారు. పదిసంవత్సరాలైనా తెలంగాణ తల్లికి తొడిగిన ముసుగు తొలగింపునకు మోక్షం లేనట్లేనా మండల ప్రజలు అంటున్నారు.

## మిత్రమా.. నీ జ్ఞాపకాలు మరువం

**యాచకులకు అన్నదానం చేసిన విద్యార్థులు**

**విశ్వంభర, సూర్యాపేట జూన్ 05 :** కన్న తల్లిదండ్రులకు పట్టెడన్నం పెట్టలేని ప్రస్తుత ఈ సమాజంలో తన చిన్ననాటి స్నేహితుడి జ్ఞాపకార్థం మిత్రులు అన్నదానం చేసి అందరిచే శభాష్ అనిపించుకున్నారు. బాణోతు గోపి అనే విద్యార్థి అనారోగ్యానికి గురై ఏప్రిల్ 30 న అకాల మరణం చెందాడు. అందుకు బుధవారం బాణోతు గోపి పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి చదివే తోటి విద్యార్థులు తమ మిత్రుడి జ్ఞాపకార్థం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలోనీ యాచకులకు అన్నదానం చేశారు. స్నేహితుడి జ్ఞాపకార్థం కోసం స్వతహాగా ఖర్చు పెట్టి ఆటోలో తిరుగుకుంటూ ఇతరుల కడుపు నింపడం గమనించిన పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ అన్నదానంలో విద్యార్థులు సాత్విక్, అక్షయ్, చిన్న చరణ్, సాగర చరణ్, సూర్య, రోహిత్ తదితరులు ఉన్నారు.





# నైతిక విలువలు ఉంటే జగదీశ్‌రెడ్డి రాజీనామా చేయాలి

**• మాజీమంత్రి దామోదర్ రెడ్డి**

**విశ్వంభర, సూర్యపేట జూన్ 5:** మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నైతిక విలువలు ఉంటే రాజీనామా చేసి తనపై గెలవాలని మాజీమంత్రి దామోదర్ రెడ్డి సవాల్ విసిరారు. నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సందర్భంగా మాజీమంత్రి దామోదర్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ, భువనగిరి పార్లమెంట్లలో రెండు స్థానాల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత అసెంబ్లి ఎన్నికల్లో 4600 ఓట్ల తేడాతో ఓటమి చెందిన తమకు ఈ ఎన్నికల్లో 70 వేలా మెజార్టీ ఇచ్చిన సూర్యాపేట ప్రజలకు కృతజ్ఞత లన్నారు. ప్రజలకు కాంగ్రెస్‌పై విశ్వాసం ఉండడం వల్లనే ఈ ఘన విజయాలను సాధించాం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 4,600 ఓట్లతో గెలిచిన జగదీశ్ రెడ్డి ఎంపీ ఎన్నికల్లో 70 వేల ఓట్ల తేడాతో వెనుకబడ్డందుకు నైతిక విలువలు ఉంటే రాజీనామా చేయాలని డిమాండ్. పది సంవత్సరాల కాలంలో అధికారులు అంతా పూర్తిగా అవితినీతిగా వ్యవహరించారు కాబట్టే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెపారని ఎద్దెవా చేశారు. జగదీశ్ రెడ్డికి దమ్ముంటే రాజీనామా చేసి తనపై పోటీచేయాలని సవాలు విసిరారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో ప్రతి శాఖతో సమీక్ష నిర్వహించి గత పాలనలో జరిగిన అవినీతిని వెలికితీస్తానన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా సమస్యలే దర్శనమిస్తున్నాయని వాటన్నింటిని సరిచేసి అభివృద్ధి చేస్తానని చెప్పుకొచ్చారు. మూసి కింద ఉన్న ప్రతి ఎకరాకూ రెండు పంటలకు నీటిని అందేలా చర్యలు చేపడతానని తాగునీరు లేని ప్రతి గ్రామానికి నీరు అందిస్తానని అన్నారు. ప్రజా దర్బార్ పారదర్శకంగా కొనసాగుతుందని, ప్రజలకోసం తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు.




## వృక్షో రక్షితి రక్షితః

**• సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో.**
**• ఘనంగా పర్యావరణ దినోత్సవం.**
**• మొక్కలు నాటిన న్యాయమూర్తులు**

**విశ్వంభర, సూర్యాపేట జూన్ 5 :** సూర్యాపేట జిల్లా కోర్టులో డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి మారంపూడి శ్యాం శ్రీ, లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ పీ శ్రీవాణి, ప్రిన్సిపల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సురేష్, అదనపు ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ జే ప్రశాంతి మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షిస్తే వాతావరణ సమతుల్యత జరిగి ప్రాణకోటి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. వృక్షో రక్షితి రక్షితః అనే సిద్ధాంతం ప్రకారం మొక్కలను పెంచి ప్రకృతిని కాపాడాలని సూచించారు. అనంతరం కోర్టుల విశ్రాంత భవన ప్రాంగణంలో జడ్జిలు, బార్ సోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ న్యాయవాదులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి మల్లయ్య, జే చంద్ర మౌళి, జిల్లా కోర్టుల పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కొంపెల్లి లింగయ్య యాదవ్, నాతి సవేందర్, కాకి రాంరెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వసంత సత్యనారాయణ పిళ్ళయ్ యాదవ్, సీనియర్ న్యాయవాదులు జే శశిధర్, గొండ్రాల అశోక్, మారపాక వెంకన్న, భాగాల నరసింహ, గాదే రమాదేవి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ బట్టిపల్లి ప్రవీణ్, పెండెం వాణి, ప్రియదర్శిని, లీగల్ సర్వీస్ అథారిటీ సూపరింటెండెంట్ కే పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు.



# మెట్ పల్లిలో బీజేపీ నాయకుల సంబురాలు

**విశ్వంభర, మెట్ పల్లి టౌన్ జూన్ 5:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో నిజామాబాద్ పార్లమెంటులో రెండోసారి భారీ మెజార్టీతో ధర్మపురి అరవింద్ గెలిచిన సందర్భంగా బుధవారం మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేశ్, మహిళా అధ్యక్షురాలు మద్దెల లావణ్య ఆధ్వర్యంలో మెట్ పల్లి పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద పటాకులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా బొడ్ల రమేష్ మాట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోదీ మూడోసారి అధికారం చేపట్టబోతున్న సందర్భంగా ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. నిజాంబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో122711 కోరుట్ల నియోజకవర్గంలో మెజార్టీ, మెట్ పల్లి పట్టణంలో 7000 పైచిలుకు మెజార్టీ రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ మెజార్టీ ఇచ్చిన మెట్పల్లి పట్టణ ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికేల నవీన్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు, కౌన్సిలర్స్ చెట్లపల్లి మీన, జిల్లా అధికార ప్రతినిధి వద్దేపల్లి శ్రీనివాస్, పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివం, మర్రిపోచయ్య, గంప శ్రీనివాస్, సుంకేటి విజయ్, కుడుకల రఘు, చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా వినయ్‌రెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్ జూన్ 5:** నిజామాబాద్ జిల్లా, మాక్లూర్ మండలం, అమ్రాద్ గ్రామస్తుడు బొర్ర శేగొందం అనారోగ్యంతో నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా అత్యవసర చికిత్స నిమిత్తం సీమ్మార్ ఎల్‌ఓసీ అవసరమని గ్రహించిన వినయ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని రూ.2,50,000 ఎల్‌ఓసీ మంజూరు చేయించా. ఈ సందర్భంగా బొర్ర శేగొందం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ చూపించి, వెంటనే ఎల్‌ఓసీ ఇప్పించిన వినయ్ రెడ్డికి రుణపడి ఉంటామన్నారు.




## కొట్ర గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో

**• బాధిత కుటుంబానికి చేయూత**

**విశ్వంభర, ఆమనగల్లు జూన్ 5:** వెల్దండ మండల పరిధిలోని కోట్ర గ్రామంలో నీరటి మొగులమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని కొట్ర గ్రామ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పొనుగోటి రవీందర్ రావు ఆధ్వర్యంలో బుధవారం కొట్ర గ్రామ సేవా సమితి నాయకులు పరామర్శించారు. 25 కేజీల సన్న బియ్యం, 9 రకాల నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అండగా నిలవాలన్నదే కొట్ర గ్రామ సేవా సమితి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి నాయకులు నాగరాజు గౌడ్, బూత్కూరి మల్లేష్, వీరేందర్, నీరటి నరసింహ, రామస్వామి, సహదేవ్, శ్రీశైలం, నీరటి కుమార్, తిరుపతయ్య, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



## రైతు శ్రేయస్సు కోసం వరుణ యాగం

**• ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి**

**విశ్వంభర, ఆమనగల్లు జూన్ 5:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెలిజాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బుధవారం వరుణ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజవర్గంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుడిని కోరినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మీసాల మహేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## టీపీసీసీ లీగల్ సెల్ సంబురాలు

**విశ్వంభర, సూర్యపేట జూన్ 5:** తెలుగు రాష్ట్రాలలోనే అత్యధిక మెజారిటీతో లోక్‌సభ సభ్యుడిగా విజయం సాధించిన నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా బుధవారం సూర్యపేట కోర్టు సమీపంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ లీగల్ సెల్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయస్థాయిలో కూడా మెరుగైన ఆధిక్యాన్ని నల్లగొండ పార్లమెంటు సభ్యుడు సాధించడం తెలుగు రాష్ట్రాలకే గర్వకారణమన్నారు. కొందురు రఘువీర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలుపుతూ కేకు కోసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శీనేపల్లి సోమేశ్వర్, ఎండీ షఫీ ఉల్లా, గుంటూరు మధు, మారపాక వెంకన్న, ఎండి ఫరీదుద్దీన్, దోరేపల్లి రమేష్, కొక రంజిత్, మంగు నాయక్, రవి నాయక్, పూల్ సింగ్, కుమారస్వామి, ప్రతాప్, కట్ట సుధాకర్, పల్లా పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన

**• భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు**

**విశ్వంభర, హైదరాబాద్ జూన్ 5:** భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోపాటు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ శాసనసభ్యుడు, జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజారిటీ వచ్చే విధంగా కృషి చేసినందుకు ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తోపాటు మిగతా ఎమ్మెల్యేలను, జనగాం జిల్లా అధ్యక్షుడిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.






# లయన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ బీమా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

- 1100 మందికిపైగా చూపు ప్రసాదించిన ఘనత మా సొంతం
- లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా అధ్యక్షుడు అంబాదాస్‌రావు

**విశ్వంభర, మఖ్తల్ జూన్ 5:** లయన్స్ క్లబ్ సేవా భవనంలో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో లయన్ బీ అంబాదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ గారి సహకారంతో బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేంద్రియానం నయనం ప్రధానం చూపు లేని వారికి , కంటి పొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమ ద్వారా కంటి శస్త్ర చికిత్సలు చేయించి ఈ సంవత్సరం ఇప్పటి వరకు సుమారు 1100 మందికి మక్తల్ నియోజకవర్గం స్థాయిలో చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లప్ ఆఫ్ మక్తల్ భీమాకు దక్కిందన్నారు. నేటి శిబిరంలో డాక్టర్ ప్రమోద్ 110 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 60 మందికి కంటి పొరలు సమస్యలు ఉన్నట్టుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా రాంరెడ్డి లయన్ హాస్పిటల్‌కు ప్రత్యేక వాహనంలో తరలించారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ లయన్ ఎం వాదిరాజ్, డిస్టిక్ చైర్‌పర్సన్ చంద్రకాంత్ గౌడ్, డిస్టిక్ చైర్ పర్సన్ వీ నరేందర్, డిస్టిక్ చైర్ పర్సన్ డీవీ చారి, జాయింట్ సెక్రటరీ లయన్ పృథ్వీరాజ్, లయన్ ఏ సత్యనారాయణ, లయన్ సాయిరమణ, లయన్ జీ శరణప్ప పాల్గొన్నారు.

## బండరాళ్లతో కొట్టి యువతి దారుణహత్య



**విశ్వంభర, హన్మకొండ జూన్ 05:** కాజీపేట మండలం పరిధి శివారు అమ్మవారిపేట లోని సాయినాథ్ రియల్ ఎస్టేట్ వెంచర్ (బట్టిపల్లి నుంచి ఉర్సుగుట్ట వెళ్లే దారి) లో ఓ యువతిని దారుణంగా హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. బట్టిపల్లి నుంచి ఉర్సుగుట్ట వెళ్లే దారిలోని సాయినాథ్ రియల్ ఎస్టేట్ వెంచర్‌లో సుమారు 30 సంవత్సరాల యువతిని మొహంపై దుండగులు బండరాళ్లతో కొట్టి చంపి పరారయ్యారని తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసునమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఊరికి సేవ చేయాలా.. లేక ఊరి వేసుకొని చావాలా..?

- గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఆదుకోవాలి
- సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం)జూన్ 05 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి రోజూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మాకు తెలిసిన మేము నేర్చుకున్న వైద్య విజ్ఞానంతో మా వంతుగా వైద్య సేవలు అందిస్తున్న తరుణంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నుంచి ప్రత్యేక బృందం గ్రామీణ వైద్యులను తనిఖీల పేరిట నకిలీ వైద్యులు అని ముద్ర వేసి కేసులు పెడుతున్న పరిస్థితి నేడు రాష్ట్రం మొత్తం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులను మా మండల గ్రామీణ వైద్యుల సంఘం తరుపున ఖండిస్తున్నామన్నారు. మేము ఊరిలో ఉండి వైద్య సేవలు అందించాలా లేక మా భార్య పిల్లలతో కలిసి ఉరి వేసుకోవాల అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామీణ వైద్యులపై జరుగుతున్న తనిఖీలు వెంటనే నిలుపుదల చేయాలని, గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఆత్మకూరు గడ్డ కాంగ్రెసు అడ్డ

- మాజీ సర్పంచ్ నగేష్



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం)జూన్ 05 :** మంగళవారం వెలువడిన పార్లమెంట్ ఫలితాలల్లో భాగంగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో 690 ఓట్లు ఆధిక్యం ఇచ్చి మరోసారి ఆత్మకూరు అంటే కాంగ్రెసు గడ్డ అని నిరూపించిన ఆత్మకూరు ప్రజలకు, అనునిత్యం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడుతున్న బూత్ ఇంచార్జ్ లకు, ఏజెంట్లకు, యూత్ కాంగ్రెసు, సీనీయర్ కాంగ్రెస్ నేతలకు, కాంగ్రెస్ నాయకులకు మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా రాబోయే ఎన్నికల్లో కూడా వారు ఇలాగే కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది ఆయన అన్నారు.




## హైదరాబాద్ మెట్రో రైలు సేవలకు అంతరాయం

**విశ్వంభర, హైదరాబాద్ :** సాంకేతిక కారణాలతో బుధవారం సాయంత్రం మెట్రో రైలు సేవలకు అంతరాయం ఏర్పడింది. మియాపూర్ – ఎల్బీ నగర్ మార్గంలో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. సాంకేతిక కారణాలతో రైళ్లను నిలిపివేసినట్లు లోకో పైలట్లు తెలిపారు. హైదరాబాద్‌లో భారీ వర్షాల కారణంగా రోడ్లపై ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో చాలామంది ప్రయాణికులు మెట్రో రైలు ఎక్కారు. మెట్రో స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఎల్బీ నగర్ స్టేషన్ వద్ద ఎగ్జిట్ మిషన్లు మొరాయించాయి.




# కొనసాగుతున్న ఉపఎన్నికల ఓట్ల లెక్కింపు

- ఉదయం ప్రారంభమైన వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు
- మొదటి ప్రాధాన్యత ఓటులో 50 శాతం కంటే ఎక్కువ వస్తే విజేతగా ప్రకటన
- తొలి ప్రాధాన్యతలో 96వేల ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది
- తొలి ప్రాధాన్యత ఓటులో 50 శాతానికి మించి రాకుంటే రెండో ప్రాధాన్యత ఓటు లెక్కింపు
- నేడు తెలనున్న ఫలితం

**విశ్వంభర, నల్లగొండ :** వరంగల్–ఖమ్మం–నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓటులో 50 శాతం కంటే ఎక్కువ ఓట్లు సాధించిన వారిని విజేతగా ప్రకటిస్తారు. తొలి ప్రాధాన్యతలో 96 వేల ఓట్లను లెక్కిస్తున్నారు. మిగిలిన 2,40,013 ఓట్ల లెక్కింపునకు తెల్లవారు జాము వరకు సమయం పట్టవచ్చునని తెలుస్తోంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు, చెల్లని ఓట్లను వేర్వేరు చేస్తున్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో తీన్మార్ మల్లన్న ముందున్నప్పటికీ రాకేశ్ రెడ్డి గట్టి పోటీ ఇస్తున్నారు. మొదటి ప్రాధాన్యత ఓటులో ఎవరికీ 50 శాతానికి మించి ఓట్లు రాకుంటే రెండో ప్రాధాన్యత ఓటును లెక్కిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓటులో చాలావరకు చెల్లని నోట్లు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి సహా 52 మంది అభ్యర్థులు పోటీ చేశారు. నల్గొండ జిల్లా దుప్పలపల్లి గోదాములో 96 టేబుళ్లపై ఓట్లను లెక్కిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లను చేశారు. ఓట్ల లెక్కింపులో 2,800 మంది సిబ్బంది పాల్గొన్నారు. బ్యాలెట్ ఓట్లు కావడంతో తుది ఫలితం ఆలస్యమవుతోంది. 605 పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన బ్యాలెట్ బాక్సులను వరుస క్రమంలో టేబుల్‌కు ఒకటి చొప్పున ఇస్తున్నారు. సిబ్బంది వాటిని టేబుల్ పైన పోసి 25 బ్యాలెట్ పేపర్లు ఒక కట్టగా కడుతున్నారు. పోస్టల్ బ్యాలెట్లను కూడా వీటితో కలిపి లెక్కిస్తున్నారు.







## చిన్నారులను ప్రతిరోజూ అంగన్‌వాడీకి పంపాలి

- అంగన్‌వాడీ సూపర్వైజర్ జ్ఞానేశ్వరీ

**విశ్వంభర, చింతపల్లి జూన్ 05 :** తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూపర్వైజర్ జ్ఞానేశ్వరీ సూచించారు. చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలోని బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు నాటాలని ఆమె సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సమతుల్య, నాణ్యమైన ఆహారం అందించడంతోపాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ బడిబాటలో తల్లులు 3 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్స్ లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు రజిత, వినోద, ఆయాలు రాణి, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



## భాగ్యనగర వాసులకు అలర్ట్..

**విశ్వంభర, హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ లో ఒక్కసారిగా వాతావరణం మారింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపుతో కూడిన భారీ వర్షం కురుస్తోంది.. హైదరాబాద్ లో వాతావరణం ఒక్కసారిగా కూల్ గా మారింది. LB నగర్, దిల్ సుఖ్ నగర్, చైతన్యపురి, కూకట్‌పల్లి, బాలానగర్, మూసాపేట్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వర్షంధాటికి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఇప్పటికే వాతావరణ అధికారులు నైరుతి రుతపవనాలు తెలుగు రాష్ట్రాల్లో విస్తరించడంతో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పిన విషయం తెలిసిందే. దీంతో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. భారీ వర్షం నేపథ్యంలో వాతావరణ శాఖ ప్రజలను ఇప్పటికే అలర్ట్ చేసింది.

**గంటల తరబడి కార్లలోనే..**

హైదరాబాద్ ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుంది. మాదాపూర్ టీ–హబ్ దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వేలాది వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి. మెహిదీపట్నం నుంచి లక్షీకపూల్ వెళ్లే మార్గంలోనూ కిలోమీటర్ల మేర కార్లు, ఇతర వాహనాలు ఆగిపోయాయి. ఈ సాయంత్రం నగరంలోని పలుచోట్ల కుండపోత వర్షం కురిసింది.



## బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిపై దాడి

**విశ్వంభర, హైదరాబాద్:** బీఆర్ఎస్ కార్యకర్తలపై రోజు రోజుకు కాంగ్రెస్ కార్యకర్తల దాడులు పెరుగుతున్నాయి. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిపై అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీకృష్ణ అనుచరులు దాడి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం మద్దిమాడుగు గ్రామంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఉడుతల అంజయ్య ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు. ఉడుతల అంజయ్యపై, అలాగే ఆయన తల్లిదండ్రులపై, తమ్ముడిపై, చెల్లెలుపై విచక్షణ రహితంగా గొడ్డళ్లు, కర్రలతో దాడి చేసారు. దాడిలో ఉడుతల అంజయ్య అలాగే ఆయన తల్లి తిరుపతమ్మ తలలు పగిలిపోగా, ఆయన తమ్ముడు వెంకటేష్, చెల్లులుకు గాయాలయ్యాయి.

## అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కేఏ పాల్ సంచలన ఆరోపణలు

**విశ్వంభర, విశాఖపట్నం:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కేఏ పాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఓట్లు గల్లంతయ్యాయని..ఈవీఎంలు టాంపరింగ్ జరిగాయని ఆయన ఆరోపించారు. తనవద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు.బుధవారం విశాఖపట్నంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ..... పల్లా శ్రీనివాస్‌కి లక్ష మెజారిటీ ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తన ఓట్లు కూడా పల్లాకు పడ్డాయని,ఈ అంశాన్ని కోర్టులో తేల్చుకుంటానని అన్నారు. దేశంలో హేమాహేమీ నాయకులకంటే భరత్‌కు అంత భారీ మెజారిటీ ఎలా వచ్చిందని ప్రశ్నించారు. బీజేపీ చిత్తుగా ఓడి 240 సీట్లు గెలుచుకుందని ,నాడు 151 సీట్లలో గెలిపించిన ప్రజలే.. నేడు 110 అయినా ఇస్తారన్న ధీమాతోనే జగన్ లండన్ వెళ్లాడని.. కానీ, 10 సీట్లకు పరిమితం అయ్యాడని అన్నారు .తాను గెలిస్తే నోరు విప్పలేనని.. అందుకే దేవుడు ఇలా నిర్ణయించాడని నమ్ముతున్నానని,చంద్రబాబును ప్రధాని చేసే బాధ్యత తనది పాల్ అన్నారు .చంద్రబాబుకి చిత్త శుద్ధి ఉంటే.. పవన్ కళ్యాణ్‌ని సీఎం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈవీఎంల ద్వారా కూటమి గెలిచిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారు? అని కేఏ పాల్ ప్రశ్నించారు. ఏపీ ప్రత్యేక హోదా ఎందుకు అడగడం లేదని పాల్ ప్రశ్నించారు. ప్రజల కోసం ఏ పార్టీతోనైనా పని చేయడానికి తాను సిద్ధం అని తెలిపారు.

## నో డౌట్స్.. మూడోసారి మోడీనే ప్రధాని: లక్ష్మణ్



**విశ్వంభర, నాంపల్లి:** మూడోసారి మోడీనే ప్రధాని..నో డౌట్స్ అంటూ బిజెపి పార్లమెంటరి బోర్డు మెంబర్ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో బిజెపి పార్లమెంటరి బోర్డు మెంబర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఇవాళ ఢిల్లీలో ఎన్డీయే కీలక సమావేశం ఉందని చెప్పారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చ ఉంటుందన్నారు. ప్రధానిగా మోడీ అభ్యర్థిత్వం లో ఎలాంటి అనుమానాలు లేవు అని తేల్చి చెప్పారు బిజెపి పార్లమెంటరి బోర్డు మెంబర్ లక్ష్మణ్. మోడీ ని ప్రధాని అభ్యర్ధిగా ఎన్నుకోవడం లాంఛనమేనని తెలిపారు బిజెపి పార్లమెంటరి బోర్డు మెంబర్ లక్ష్మణ్. ఎన్నికలకు ముందే బిజెపి ప్రధాని అభ్యర్ధిగా మోడీ నీ ప్రకటించిందన్నారు. ప్రభుత్వ సానుకూల ఓట్లే బిజెపిని మళ్ళీ గెలిపించాయని పేర్కొన్నారు. మూడో సారి మోడీ ప్రధానిగా త్వరలోనే బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఎన్డీయే కూటమిలో అన్ని పార్టీలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు బిజెపి పార్లమెంటరి బోర్డు మెంబర్ లక్ష్మణ్.



## ఆరేళ్ల బాలుడిని పీక్కు తిన్న కుక్కలు

**విశ్వంభర, శేరిలింగంపల్లి:** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దారుణం జరిగింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి మక్తాలో ఆరేళ్ల బాలుడిపై కుక్కలు దాడి చేశాయి. ఆడుకోవడానికి వెళ్లిన సాత్విక్ నిన్న రాత్రి నుండి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మక్తాలోని నిర్మానుష్య ప్రాంతంలో బాలుడి మృతదేహం కనిపించింది. శరీరంపై కుక్కలు దాడి చేసిన గాయాలను పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి..దర్యాప్తు చేస్తున్నారు. అయితే.. మియాపూర్ లో భిక్షాటన చేస్తున్న కుటుంబానికి చెందిన బాలుడు సాత్విక్ (6) అని పోలీసులు చెబుతున్నారు. ఆడుకుంటూ వెళ్లి నిన్న రాత్రి నుండి కనబడకుండా పోయిన బాలుడు సాత్విక్(6).... ఈరోజు ఉదయం మక్తాలోని నిర్మానుష్య ప్రాంతంలో బాలుడి మృతదేహం లభ్యం అయినట్లు పోలీసులు వివరించారు.

# ప్రత్యేక హోదాకు ఇదే సమయం..!

## చంద్రబాబు మోడీని డిమాండ్ చేస్తారా..?

## ఎన్డీయేలో టీడీపీదే కీలక పాత్ర

## పట్టుబడితే సాధించేందుకు అవకాశం



**విశ్వంభర, అమరావతి:** ఏపీకి ప్రత్యేక హోదా.. ఇది గత పదేండ్లుగా వినిపిస్తున్న మాట.. కాదు కాదు.. ఏపీ ప్రజల ఆశ. గతంలో చంద్రబాబు, జగన్ ప్రత్యేక హోదాపై హామీలిచ్చినా అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా సాధించలేకపోయారు. కానీ ఇప్పుడు ఆ అవకాశం వచ్చింది. ఎందుకంటే కేంద్రంలో ఏ పార్టీకి కూడా మ్యాజిక్ ఫిగర్ రాలేదు. దాంతో ఇప్పుడు చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లో కీలకంగా మారారు. ఎన్డీఏలో అతి పెద్ద పార్టీగా టీడీపీ అవతరించింది. దీంతో అనేక దీర్ఘకాలిక సమస్యలకు ఈ ఎన్నిక ఫుల్‌స్టాప్ పెడుతుందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలనుకున్నా, మరికొన్ని ఎన్నికల్లో తాను అలవోకగా విజయం సాధించాలనుకున్నా చంద్రబాబుకు టైం కలిసి వచ్చింది.

**బీజేపీకి టీడీపీనే దిక్కు..**

ఎన్డీఏలో ఇప్పుడు టీడీపీ అతి పెద్ద పార్టీ. జనసేనతో కలుపుకుని మోదీ ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు అవకాశముంది. బీజేపీకి కేంద్రంలో అరకొరగానే సీట్లు వచ్చాయి. సొంతంగా అధికారంలోకి రాలేకపోయింది. 240 సీట్లకు పరిమితమయింది. అంటే మిత్రపక్షాల మద్దతుతోనే అది ప్రభుత్వాన్ని నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి మోదీ ఇప్పుడు మిత్రుల డిమాండ్లకు దిగి వచ్చే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. లేకుంటే ప్రభుత్వం కూలిపోయే అవకాశముంది. టీడీపీ, జనసేనకు పద్దెనిమిది స్థానాలుండటంతో కీలకంగా మారాయి. అందుకే ఇప్పుడు మోదీ వీరి మాటను చెవికెక్కించుకుంటారు.

బతిమాలాడాల్సిన పరిస్థితి లేదు. బ్లాక్ మెయిల్ కాదు కానీ.. డిమాండ్ చేసే పరిస్థితి అయితే మాత్రం ఉంది. మోదీ ప్రభుత్వాన్ని ఇప్పుడే వంచాల్సిన అవసరం కూడా ఏపీ నేతలకు ఉందన్న కామెంట్స్ బాగా వినపడుతున్నాయి. ఈ సమయం మరొకసారి రాదు. మరెవ్వరికీ ఇంతటి అవకాశం దక్కదు. ముద్దొచ్చినప్పుడే చంక ఎక్కాలన్న సామెతగా మోదీని మెప్పించి, ఒప్పించేందుకు ఇందుకు సరైన సమయం అంటున్నారు. రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకోవడంలో ఎలాంటి రాజీ పడకపోతే సులువుగానే అధిగమించే అవకాశముంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా అనేది దీర్ఘకాలిక కల. అది కలగానే మిగిలిపోయింది. ప్రధానంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించుకునేందుకు ఇంతకు మించి అవకాశం లేదు. సమయం మించి పోతే చేజారి పోతుంది. అందుకే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు మోదీని ఒప్పించడానికి పెద్ద సమయం కూడా పట్టదు. మోదీ దిగిరాక తప్పదు. కేవలం ప్రత్యేక హోదా మాత్రమే కాదు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధులు విడుదల, అమరావతి నిర్మాణంలో కూడా కేంద్రం నుంచి సాయాన్ని భారీగానే ఆశించవచ్చు.

# పిన్నెల్లి అరెస్టుకు రంగం సిద్ధం

**ఈ రోజే అదుపులోకి తీసుకోనున్న పోలీసులు**



**విశ్వంభర, విజయవాడ :** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్‌కు పోలీసులు సిద్ధమయ్యారు. ఆయనను ఈ రోజు ఉదయం అరెస్ట్ చేసే అవకాశం ఉంది. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై అనేక కేసులున్నాయి. పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంల ధ్వంసం కేసుతో పాటు మూడు హత్యాయత్నం కేసులు ఆయనపై నమోదయ్యాయి. ఆయన నరసరావుపేటలోని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నివాసంలో ఉండటంతో ఆ ఇంటి బయట పోలీసులు పెద్ద సంఖ్యలో మొహరించారు. మరోసారి తప్పించుకోకుండా ఉండేందుకు ఆయనను అక్కడి నుంచి కదలనివ్వకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఆయన హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఈ నెల 6వ తేదీ వరకూ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు మధ్యంతర ఆదేశాలను ఇచ్చింది. అయితే సుప్రీంకోర్టు మాత్రం పిన్నెల్లిని కౌంటింగ్ కేంద్రానికి వెళ్లవద్దని ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆయన బస చేసిన ప్రాంతంలో పోలీసులు పెద్దయెత్తున మొహరించారు. పల్నాడు ప్రాంతమంతా హై అలెర్ట్‌ను ప్రకటించారు. వ్యాపార దుకాణాలను మూసివేస్తున్నారు. దీంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని నేడు అరెస్ట్ చేసే అవకాశముందని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది.

# ఎమ్మెల్యేగా పూర్తి జీతం తీసుకుంటా

- ఆ డబ్బు ప్రజల కష్టం
- పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు



**విశ్వంభర, మంగళగిరి:** ఎమ్మెల్యేగా తాను పూర్తి జీతం తీసుకుంటానని జనసేనాని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఏపీ ఎన్నికల్లో సంచలన విజయం తర్వాత జనసేన ఎమ్మెల్యేలు, ఎంపీలతో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఫలితాలు మరింత బాధ్యత పెంచాయని అన్నారు. 'నేను కూడా ఎమ్మెల్యేగా సంపూర్ణ జీతం తీసుకుంటా. ఎందుకంటే ఈ డబ్బు ప్రజల రక్తం, చమట, స్వేదం నుంచి వచ్చింది. ఆ డబ్బు ముట్టుకున్నప్పుడల్లా నాకు ఆ బాధ్యత అనుక్షణం గుర్తు రావాలి. ఒకవేళ నేను సరిగా పని చేయకుంటే ప్రతి రూపాయికి నన్ను చొక్కా పట్టుకుని నిలదీసే హక్కు ప్రజలకు ఉండాలి. అందుకే పూర్తి జీతం తీసుకుంటాను. ఆ తర్వాత ఇవ్వాల్సింది ఎలాగో ఇచ్చేస్తాను. అందరం కూడా జవాబుదారి ప్రభుత్వం ఎలా ఉంటుందో చూపిద్దాం.' అని పవన్ పేర్కొన్నారు.

# ఇక ఏపీకి రాజధాని అమరావతే..!

- కూటమి విజయంతో స్పష్టత
- మూడురాజధానుల విధానంతో ఎన్నికలకు వెళ్లిన వైసీపీ
- తిరస్కరించిన ఏపీ ప్రజలు

**విశ్వంభర, విశాఖపట్నం:** ఏపీకి మూడు రాజధానులు వద్దు.. ఒకే రాజధాని ముద్దు అని ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చినట్టు అయిపోయింది. ఎందుకంటే ఈ ఎన్నికల్లో ఒకే రాజధాని నినాదంతో టీడీపీ కూటమి, మూడు రాజధానుల నినాదంతో వైసీపీ ఎన్నికలకు వెళ్లాయి. కనీవినీ ఎరగని రీతిలో కూటమి సునామీ సృష్టించింది. వైసీపీని ప్రజలు దారుణంగా ఓడించారు. దీంతో ప్రజలంతా ఒకే రాజధానిని కోరుకుంటున్నారని అర్థం అయింది. అది కూడా అమరావతినే ఉండాలని నిర్ణయించినట్టు తేలింది.

**గతంలో అమరావతికి అంగీకరించిన జగన్**

అమరావతి విషయంలో జగన్ మోహన్ రెడ్డి విధానాన్ని ప్రజలు అంగీకరించలేదు. అధికారంలోకి రాక ముందు అమరావతిని రాజధానిగా జగన్ అంగీకరించారు. అసెంబ్లీలో కూడా మద్దతు తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రచార సభల్లో అమరావతే రాజధాని అన్నారు. తీరా గెలిచిన తర్వాత బోస్టన్ కమిటీ అని.. బొత్స కమిటీ అని.. దక్షిణాఫ్రికా అనే దేశంలో మూడు రాజధానులు ఉన్నాయని విధానాన్ని మార్చేసుకున్నారు. ఇది ప్రజల్ని వంచించడమేనన్న విమర్శలు వచ్చాయి. రైతుల్ని మోసం చేశారని ఆరోపణలు వచ్చాయి. అయినా పట్టించుకోలేదు. ముందుకెళ్లారు. న్యాయస్థానాల్లో ఎదురు దెబ్బలు తగిలాయి. చివరిగా ఐదేళ్ల పాటు ఏ రాజధానినీ ఖరారు చేయలేకపోయారు.

**అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల మాట**

మూడు రాజధానులను నిర్ణయించినప్పుడు ఎన్నికలకు వెళ్లి ప్రజాభిప్రాయం తీసుకోవాలని ప్రతిపక్షాలు సవాల్ చేశాయి. కానీ ప్రభుత్వం స్పందించలేదు. ఇప్పుడు ఎన్నికల్లో మూడు రాజధానులకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేశారని అనుకోవచ్చు. నిజానికి మూడు రాజధానుల ఎజెండాతో జగన్ గెలిచినా రాజధానిని మార్చలేరు. చట్టప్రకారం సాధ్యం కాదు అసెంబ్లీలో చట్టం చేసినా సాధ్యం కాదు.కానీ రైతులకు పరిహారం ఇవ్వడం ద్వారా మార్గం సుగమం చేసుకోవచ్చు. సీఆర్‌డీఏతో రైతులు చేసుకున్న ఒప్పందంలో 9.14 ఫాంలోని 18వ షరతు ప్రకారం.. ప్రభుత్వం ఏ షరతునైనా ఉల్లంఘిస్తే 2013 చట్టం కింద పరిహారమివ్వాలి. రైతుల నుంచి సమీకరించిన 33వేల ఎకరాలకు నష్టపరిహారం చెల్లించి రాజధానులను ఏర్పాటు చేయవచ్చు. కానీ అలా చేయదల్చుకోలేదు కాబట్టి ఇంత కాలం పెండింగ్ పడిపోయింది. ఇప్పుడు ఆ అవసరం లేకుండా పోయిందనుకోవచ్చు. అమరావతి రాజధాని పూర్తిగా చట్ట ప్రకారమే ఏర్పాటయింది.. అని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ కు తెలిపింది. సుప్రీంకోర్టుకూ అఫిడవిట్ ద్వారా తెలిపింది. అయినా జగన్ మొండిగా ముందడుగు వేశారు.

**సీమ నుంచే అమరావతి స్వరం..**

మూడు రాజధానుల విషయంలో చంద్రబాబునాయుడు రాయలసీమ నుంచి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో కార్యక్రమం ప్రారంభించిన తర్వాత పరిస్థితుల్లో మార్పు వచ్చింది. కర్నూలు వెళ్లి అమరావతే మన రాజధాని అని ప్రకటించి వచ్చారు. తర్వాత విశాఖలోనూ అదే చెప్పారు. దీంతో ఇక టీడీపీ వాయిస్ పూర్తిగా మారిపోయింది. అదే సమయంలో వైసీపీ సర్కార్ కు మూడు రాజధానుల విషయంలో వరుసగా ఎదురుదెబ్బలు తగిలాయి. ప్రభుత్వం పారదర్శకంగా లేకపోవడంతో ప్రజల్లోనూ ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. విశాఖలో బహిరంగసభలు పెట్టినా జగన్ విశాఖ రాజధాని అని పెద్దగా చెప్పుకోలేకపోయారు. ఆ అంశాన్ని ఎన్నికల ఎజెండాగా మార్చలేకపోయారు. మద్దతు రాదనే అలా చేశారు. చివరికి ప్రజలమద్దతు రాలేదు. ఆయన పార్టీ ఓడిపోయింది. ప్రజలు అమరావతికే ఓటేశారు. ఇక ఏపీ రాజధానిపై ఉన్న అపోహలన్నీ పటాపంచలు అయినట్లే.



# చంద్రబాబుకు రజనీకాంత్, మహేశ్ అభినందనలు



**విశ్వంభర, విశాఖపట్నం:** ఏపీ ఎన్నికల్లో సంచలన విజయం సాధించిన టీడీపీ కూటమికి శుభాకాంక్షల వెల్లువ హోరెత్తుతోంది. మరీ ముఖ్యంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు సినీ హీరోలు. ఇందులో భాగంగా సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.

**రజినీకాంత్ పోస్ట్..**

ఈ క్రమంలోనే నటుడు సూపర్ స్టార్ రజనీకాంత్ లోక్‌సభ ఎన్నికల విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ''పార్లమెంటరీ ఎన్నికల్లో విజయం సాధించిన డీఎంకే అధినేత, నా ప్రియ మిత్రుడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్‌కు అభినందనలు తెలిపారు. అలాగే కేంద్రంలో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అఖండ విజయం సాధించిన నా ప్రియ మిత్రుడు చంద్రబాబు నాయుడుకు నా హృదయపూర్వక అభినందనలు' అంటూ నటుడు రజనీకాంత్ సోషల్ మీడియా వేదికగా ట్విట్ చేశారు.

**మహేశ్‌బాబు విషెస్..**

ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి సినీ నటుడు మహేశ్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు. 'ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాబోతున్న నారా చంద్రబాబునాయుడుకు శుభాకాంక్షలు.. మీ హయాంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా'' అంటూ ట్వీట్ చేశారు.

# దుర్మార్గులు నా భార్యను కూడా వదల్లేదు

- అందుకే ఇంత కసితో పోరాడా
- చంద్రబాబు ఎమోషనల్



**విశ్వంభర, విశాఖపట్నం:** ఏపీలో అధికారం మారిపోయింది. కూటమి ప్రభంజనం సృష్టించి మరీ ఎన్నికల్లో విక్టరీ కొట్టింది. చంద్రబాబు, పవన్ కల్యాన్ మేనియాతో ఎన్డీయే కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చింది. 175 అసెంబ్లీ స్థానాలకు గాను టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏకంగా 164 సీట్లు సాధించింది... వైసిపి కేవలం 11 సీట్లకే పరిమితం అయ్యింది. ఈ స్థాయి విజయాన్ని బహుశా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు కూడా ఊహించివుండరు. ఇలా అద్భుత విజయాన్ని అందుకున్న టిడిపి మిత్ర పక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. వైసీపీ అరాచక పాలనను నేను ఎన్నడూ చూడలేదని చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తాను చాలా ధైర్యవంతుడినని... తనపై బాంబులు వేసినా భయపడలేదు... కానీ తన భార్యను అంటుంటే తట్టుకోలేకపోయానని ఎమోషన్ అయ్యారు. ఆనాడే వైసిపిని ఓడిస్తానని... తిరిగి ముఖ్యమంత్రిగానే సభలో అడుగుపెడతానని శపథం చేసానన్నారు... ఇప్పుడు గెలిచి చూపించానని చంద్రబాబు అన్నారు. వైసిపి నాయకులు అధికార మదంతో కన్నూమిన్నూ కానకుండా వ్యవహరించారని చంద్రబాబు మండిపడ్డారు. ఇదే శాసనసభలో తన భార్య గురించి నీచంగా మాట్లాడి అవమానించారని చంద్రబాబు గుర్తుచేసారు. అప్పుడే ఈ అగౌరవ సభకు ఇక రానని... దీన్ని గౌరవ సభగా మార్చాకే వస్తానని ఛాలెంజ్ చేసానన్నారు. అన్నట్లుగానే వైసిపిని ఓడించామని... అవమానపడ్డ అసెంబ్లీలోకి ఇప్పుడు గౌరవంగా వెళతానని అన్నారు.

# గాజుగ్లాసు శాశ్వతంగా జనసేనదే

- ఎన్నికల్లో గెలుపుతో ప్రాంతీయపార్టీ హోదా
- సంబురాల్లో జనసైనికులు






**విశ్వంభర, మంగళగిరి :** గాజుగ్లాసు విషయంలో జనసేన పంతం నెగ్గించుకుంది. ఈ ఎన్నికల్లో వందశాతం స్ట్రైక్ రేట్ తో దుమ్ములేపిన జనసేన పార్టీకి ప్రాంతీయ పార్టీ హోదా లభించింది. దాంతో జనసేన పార్టీకి గాజు గ్లాస్ గుర్తు శాశ్వతంగా కేటాయించనున్నారు. ఇప్పటి వరకూ రిజిస్టర్డ్ పార్టీనే. ప్రాంతీయ పార్టీ హోదా రావాలంటే కొన్ని ప్రమాణాలు అందుకోవాలి. గత ఎన్నికల్లో అన్ని చోట్లా పోటీ చేసినా అందుకోలేకపోయారు. కానీ ఈ సారి మాత్రం పొత్తులతో పోటీ చేసి అనుకున్నది సాధించారు. ఈ ఫలితాలతో 'గాజు గ్లాసు' గుర్తును ఆ పార్టీకి EC శాశ్వతంగా కేటాయించనుంది. ఎన్నికల సంఘం 2013లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పోలైన ఓట్లలో కనీసం ఆరు శాతం తెచ్చుకోవాలి. అలాగే రెండు అసెంబ్లీ సీట్లను గెలవాలి. 2019లో జనసేనకు ఆరు శాతం ఓట్లు కంటే కొద్ది ఓట్లు తక్కువ వచ్చాయి. అసెంబ్లీ స్థానం కూడా ఒక్కటే వచ్చింది. కనీసం ఒక లోక్‌సభ స్థానం గెలిచినట్లయినా గుర్తింపు దక్కి ఉండేది. ఏ సీట్లు సాధించకపోయినా ఎనిమది శాతం ఓట్లు వచ్చినా ఈసీ గుర్తింపు వచ్చి ఉండేది. కానీ అవేమీ అప్పటి ఎన్నికల్లో రాలేదు.

**జనసేన నేతల్లో సంతోషం**

పార్టీ పెట్టిన పదేళ్ల తర్వాత అద్భుతమైన విజయాన్ని జనేసన పార్టీ సొంతం చేసుకుంది. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినా సాధించలేకపోయిన గుర్తింపును ఇప్పుడు సాధించడంతో జనసేన నేతలు, కార్యకర్తల్లోనూ సంతృప్తి వ్యక్తమవుతోంది.

# నేడు, రేపు ఏపీలో తేలికపాటి వర్షాలు


- రాష్ట్రంలో రెండు ఆవర్తనంలు
- పోల్స్, టవర్ల కింద ఉండొద్దంటూ అధికారుల సూచన



**విశ్వంభర, విశాఖపట్నం:** నైరుతి రుతుపవనాలు మధ్య అరేబియా సముద్రంలోని మిగిలిన భాగాలు, కర్ణాటకలోని మిగిలిన భాగాలు, దక్షిణ మహారాష్ట్ర, తెలంగాణ & కోస్తాంధ్ర మరికొన్ని ప్రాంతాల్లో మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. రాయలసీమ మరియ పరిసర ప్రాంతాల్లో ఒక ఆవర్తనం, కోస్తా కర్ణాటక ప్రాంతంలో మరొక ఆవర్తనం విస్తరించి ఉందన్నారు. గురువారం విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శుక్రవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశుగొర్రెల కాపరులు చెట్లు, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. బుధవారం సాయంత్రం 5 గంటల నాటికి కాకినాడ జిల్లా శంఖవరంలో 47.5మిమీ, పెద్దాపురంలో 46.2మిమీ,తిరుపతి జిల్లా దొరవారిసత్రంలో 44.5మిమీ, మన్యం జిల్లా పాలకొండలో 39.5మిమీ, విజయనగరం జిల్లా సంతకవిటిలో 39మిమీ, రాజాంలో 37.7మిమీ, వేపాడలో 35.7మిమీ, తూర్పుగోదావరి జిల్లా తాళ్ళపూడిలో 33.5మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.

# ఏపీ అసెంబ్లీ రద్దు

- ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా జగన్
- 9న చంద్రబాబు ప్రమాణ స్వీకారం



**విశ్వంభర, విశాఖపట్నం:** ఏపీలో కూటమి సంచలన విజయం సాధించింది. అధికార పార్టీ వైసీపీ దారుణంగా ఓడిపోయింది. దాంతో మంగళవారమే సీఎం పదవికి జగన్ రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే బుధవారం ఏపీ అసెంబ్లీని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రద్దు చేశారు. 15వ అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఆర్టికల్ 174 ప్రకారం కేబినెట్ సిఫార్సుల మేరకు రాష్ట్ర శాసనసభను రద్దు చేశారు. ఈ విషయాన్ని నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. ఏపీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ జనసేన బీజేపీ కూటమి భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పటిదాకా అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయి. ఫలితంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిన్న (జూన్ 4) గవర్నర్ ను కలిసి రాజీనామా సమర్పించారు. ఆయన రాజీనామాను ఆమోదించిన గవర్నర్.. కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేసేవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరారు.

**అమరావతిలోనే..**

ఏపీ అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. టీడీపీ 135, జనసేన 21, బీజేపీ 8 అసెంబ్లీ స్థానాల్లో గెలిచాయి. దీంతో కొత్త ప్రభుత్వం ఏర్పడడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమం అమరావతిలో ఉంటుందని గతంలోనే ప్రకటించారు.

# ప్రధాని నరేంద్రమోడీ రాజీనామా

- ద్రౌపది ముర్ముకు లేఖ అందించిన మోడీ
- ఢిల్లీలో ఉత్కంఠ



**విశ్వంభర, ఢిల్లీ:** అనుకున్నట్టుగానే మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఢిల్లీలో ఏర్పాటు కాబోతోంది. ఇప్పటికే ఎన్డీయే, దాని మిత్ర పక్షాలు మోడీని ప్రధాని చేసేందుకు అంగీకరించాయి. దాంతో ప్రధాని నరేంద్రమోదీ తన పదవికి రాజీనామా చేశారు. మోడీ తన కేంద్ర మంత్రి మండలితో భేటీ అనంతరం తన పదవికి రాజీనామా చేశారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బుధవారం ఈ రాజకీయ పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమై తన రాజీనామాను సమర్పించారు. రాష్ట్రపతి దానిని ఆమోదించారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి భవన్ వెల్లడించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ రాజీనామాను ఆమోదించడంతో పాటు, కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు బాధ్యతలు చేపట్టాలని కోరారు. జూన్ 8న కొత్త ఎన్డీయే ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయి. నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

**ఢిల్లీలో ఉత్కంఠ**

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ ఉత్కంఠ కొనసాగుతోంది. బుధవారం ఢిల్లీలో ఎన్డీయే, ప్రతిపక్ష భారత కూటమి పార్టీల వేర్వేరు సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎన్డీయే సమావేశంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై చర్చ జరిగింది. ఎన్డీయే కూటమి అధినేతగా నరేంద్రమోడీ జూన్ 8న మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయవచ్చని చెబుతున్నారు.



# 8న ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం


**బీజేపీ, మిత్రపక్షాల మద్దతు**

**దేశంలో ఇక మోడీ 3.0 పాలన**

**విశ్వంభర, ఢిల్లీ :** అందరూ అనుకున్నట్టుగానే నరేంద్రమోడీ హ్యాట్రిక్ హిట్ కొట్టారు. మూడోసారి ప్రధాని కాబోతున్నారు. ఈ సారి బీజేపీకి సొంతంగా మ్యాజిక్ ఫిగర్ రాకపోయినా.. మిత్ర పక్షాల సాయంతో ఎన్డీయే కూటమి అధికారాన్ని దక్కించుకుంది. దీంతో మరోసారి నరేంద్ర మోదీ ప్రధాని కానున్నారు. ఈ మేరకు బిజెపితో పాటు ఎన్డిఏ పక్షాలు మోదీనే ప్రధానిని చేయడానికి అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జూన్ 8న అంటే వచ్చే శనివారం ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు చేసారు. లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డిఏ 294 సీట్లతో స్పష్టమైన మెజారిటీ సాధించింది. బిజెపి 241 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది... కానీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే పరిస్థితి లేదు. దీంతో ఎన్డిఏలోని మిత్రపక్షాల సహకారంతో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తోంది. దీంతో దేశంలో మరో ఐదేళ్లు మోదీ 3.0 పాలన సాగనుంది. ఇక కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండి కూటమి కూడా లోక్ సభ ఎన్నికల్లో మంచి సీట్లు సాధించింది. కానీ ఎన్డిఏ కూటమిని మాత్రం ఓడించలేకపోయింది. ఇండి కూటమికి 234 సీట్లు వచ్చాయి....మ్యాజిక్ ఫిగర్ కు చేరువగా వచ్చింది. కానీ ప్రభుత్వ ఏర్పాటుకు తగిన బలం సాధించలేదు. దీంతో ఎన్డిఏ కూటమి మరోసారి ప్రభుత్వ ఏర్పాటుకు చేయనుంది... నరేంద్ర మోదీ ప్రధాని కానున్నారు.

# మోడీకి విదేశీ నేతల అభినందనలు..

- ఆసక్తికర ట్వీట్ చేసిన మాల్దీవ్స్ అధ్యక్షుడు
- నేపాల్, భూటాన్ అధినేతల విషెస్



**విశ్వంభర, ఢిల్లీ :** ఇండియా సార్వత్రిక ఎన్నికలో ఎన్డీయే కూటమి విజయఢంకా మోగించింది. మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ క్రమంలో నరేంద్రమోడీకి దేశ విదేశాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే మాల్దీవ్స్ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజూ ప్రధాని నరేంద్ర మోదీని అభినందించారు. మూడోసారి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్న తరుణంలో కంగ్రాట్స్ చెప్పారు. రెండు దేశాల మధ్య మైత్రిని బలపరిచేందుకు చొరవ చూపిస్తారని ఆశిస్తున్నట్టు వెల్లడించారు. X వేదికగా ఓ పోస్ట్ పెట్టారు ముయిజూ. అటు నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహల్ కూడా మోదీకి అభినందనలు తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియ అయిన లోక్‌సభ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసుకున్నారని అభినందించారు. భూటాన్ ప్రధాని త్సెరింగ్ తోబ్గే మోదీకి కంగ్రాట్స్ చెబుతూ ట్వీట్ పెట్టారు. వీళ్లందరికీ ప్రధాని మోదీ ప్రత్యేక ధన్యావాదాలు చెబుతూ ట్వీట్‌లు పెట్టారు. మారిషస్, భూటాన్ దేశాల అధినేతలూ మోదీకి అభినందనలు తెలిపారు. చెప్పారు. మూడోసారి గెలిచిన మోదీకి అభినందనలు అంటూ మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్ జుగ్నౌత్ పోస్ట్ పెట్టారు.

# రాష్ట్రపతి భవన్‌లోకి నో ఎంట్రీ



**విశ్వంభర, ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో త్వరలో బీజేపీఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ వారంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ఇవాళ్టి (బుధవారం) నుంచి ఈ నెల 9వ తేదీ వరకు రాష్ట్రపతి భవన్‌లోకి సందర్శకులకు అనుమతి లేదు. ఈ మేరకు రాష్ట్రపతిభవన్ ఒక ప్రకటన చేసింది. కొత్త ప్రభుత్వం కొలువుదీరే ప్రక్రియ రాష్ట్రపతి భవన్‌లోనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలోనే జరగనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర నూతన మంత్రిమండలి ప్రమాణస్వీకారం కోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రపతిభవన్‌లోకి సందర్శకులను అనుమతించడంలేదు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం భేటీ కానుంది. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ ప్రధాని మోడీ చర్చించనున్నట్లు తెలుస్తోంది. అనంతరం ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతివ్వాలని రాష్ట్రపతిని బీజేపీ సారథ్యంలోనే ఎన్డీయే కూటమి కోరుతుంది. అనంతరం కొత్త క్యాబినెట్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.




# నేషనల్ రేంజర్ అంబాసిడర్ గా కొణిదెల ఉపాసన

- అపోలో హాస్పిటల్స్ ట్రస్ట్ తో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా ఒప్పందం
- అటవీశాఖ సిబ్బందికి అపోలో ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం
- నాలుగేళ్ల పాటు ఈ పదవిలో ఉండనున్న ఉపాసన



**విశ్వంభర, ఢిల్లీ:** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అర్ధాంగి కొణిదెల ఉపాసనను ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణులు సంరక్షణ కోసం పాటుపడే వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ఇండియా విభాగానికి నేషనల్ రేంజర్ అంబాసిడర్ గా నియమించారు. ఆమె నాలుగేళ్ల పాటు ఈ పదవిలో ఉంటారు. ఈ మేరకు డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా విభాగం, అపోలో హాస్పిటల్స్ చారిటబుల్ ట్రస్ట్ (ఏహెచ్‌సీటీ) మధ్య ఒప్పందం కుదిరింది. అపోలో హాస్పిటల్స్ సామాజిక సేవా కార్యక్రమాల విభాగానికి ఉపాసన వైస్ చైర్ పర్సన్ గా ఉన్న సంగతి తెలిసిందే. కాగా, తాజా ఒప్పందం నేపథ్యంలో, దేశంలో ఎక్కడైనా పులుల సంరక్షణ కేంద్రాల్లోనూ, వన్యప్రాణి రక్షిత ప్రాంతాల్లోనూ గాయపడిన అటవీ శాఖ సిబ్బందికి అపోలో ఆసుపత్రుల్లో నాణ్యమైన చికిత్స అందిస్తారు. దీనిపై ఉపాసన మాట్లాడుతూ, అటవీ సిబ్బంది అజ్ఞాత వీరులు వంటి వారని, సహజ సిద్ధ జంతు ఆవాసాలను, అటవీప్రాంతాలను కాపాడడంలో వారు అలుపన్నది లేకుండా పనిచేస్తుంటారని కొనియాడారు. వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని, అందుకోసం తాము కట్టుబడి ఉన్నామని ఉపాసన స్పష్టం చేశారు. కాగా, అటవీశాఖ సిబ్బందికి మాత్రమే కాకుండా, జంతువుల దాడిలో గాయపడిన స్థానిక వన్యప్రాణి సంరక్షణ సంఘాల సభ్యులకు కూడా చికిత్స అందించనున్నారు.



# దేశంలో 'లక్ష'ణంగా రికార్డు సృష్టించారు

ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఏపీలో టీడీపీ విజయం సాధించగా కేంద్రంలో బీజేపీకి అనూహ్యంగా సీట్లు తగ్గాయి. ఎన్డీఏ 390 400 సీట్లు సాధిస్తుందన్న అంచనాలకు భిన్నంగా ఫలితాలు వెలువడ్డాయి. అయితే, కొందరు అభ్యర్థులు కొందరు ఊహించనంతగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. దేశవ్యాప్తంగా అత్యధిక మెజారిటీ సాధించిన అభ్యర్థుల్లో తెలంగాణ నేత ఉండటం విశేషం. ఐదు లక్షలకు పైగా మెజార్టీని సొంతం చేసుకుని ప్రభంజనం సృష్టించారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శంకర్ లాల్వాణీ అత్యధికంగా 11,75,092 ఓట్లు సాధించి రికార్డు సృష్టించారు. ఆయన తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి రక్బీల్ హుస్సేన్ ధుబ్రీ నుంచి పోటీ చేసి 10,12,476 ఓట్లను సాధించారు. బీజేపీ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ విదిశ నుంచి పోటీ చేసి 8,21,408 ఓట్లు సాధించారు. ఆయన తర్వాత స్థానంలో బీజేపీ అభ్యర్థి సీఆర్ పాటిల్ నిలిచారు. ఆయన 7, 73,551ఓట్లను సాధించారు. అదేవిధంగా బీజేపీ అగ్రనేత అమిత్ షా గాంధీనగర్ నుంచి పోటీ చేసి 7,44,716ఓట్లు సాధించి మెజారిటీ లిస్టులో చేరారు. టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ 7,10,930ఓట్లు సాధించారు. ఈయన డైమండ్ హార్బర్ నుంచి పోటీ చేశారు. అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు సమానంగా సీట్లు సాధించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ 8, బీజేపీ 8, ఎంఐఎం ఒక స్థానాల్లో గెలుపొందాయి. వీరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి నల్గొండ నుంచి పోటీ చేసి 5,59,905 మెజారిటీ సాధించారు.





# కేజ్రీవాల్ కు కోర్టులో మరో ఎదురుదెబ్బ

**మధ్యంతర బెయిల్ పిటిషన్ కొట్టేసిన కోర్టు**



**విశ్వంభర, ఢిల్లీ:** లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో షాక్ తగిలింది. కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టేసింది. వైద్య పరీక్షల కోసం వారం రోజుల పాటు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టును ఆయన అభ్యర్థించారు . అయితే జైల్లోనే కేజ్రీవాల్‌కు అన్ని వైద్యపరీక్షలు చేయాలని కోర్టు ఆదేశించింది. అంతకుముందు సుప్రీంకోర్టులో కూడా కేజ్రీవాల్‌కు ఊరట లభించలేదు. మధ్యంతర బెయిల్‌ను వారం రోజుల పాటు పొడిగించాలన్న ఆయన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచించింది. ఇప్పుడు ట్రయల్ కోర్టు కూడా బెయిల్ నిరాకరించింది. కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని న్యాయస్థానం ఈనెల 19వ తేదీ వరకు పొడిగించింది. కేజ్రీవాల్ ఆరోగ్యం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని న్యాయమూర్తి తిహార్ జైలు అధికారులను ఆదేశించారు. కిడ్నీ సమస్యలతో పాటు, షుగర్ సమస్యలు ఉన్నాయని బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు కేజ్రీవాల్. లిక్కర్ స్కాంలో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. తాజా ఎన్నికల్లో కూడా ఢిల్లీలో ఒక్క స్థానాన్ని గెలుచుకోని ఆప్ పంజాబ్‌లో మాత్రం 3 సీట్లతో సరిపెట్టుకుంది. ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం కోర్టు నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించేందుకు కేజ్రీవాల్ ఇదివరకే అవకాశం ఇచ్చినందున ఈ పిటిషన్‌ను విచారించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ తెలిపింది. దీంతో ఆయన జూన్ 2న మధ్యాహ్నం లొంగిపోయారు. మరోవైపు కేజ్రీవాల్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై విచారణను రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను ఈడీ తీవ్రంగా వ్యతిరేకించింది.



# బాబు హ్యాట్రిక్ విజయం

## ఏపీలో ప్రభంజనం సృష్టించిన కూటమి

## అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో విజయకేతనం

## 25 లోక్‌సభ స్థానాల్లో టీడీపీ 16, జనసేన 2, బీజేపీ 3

## నాలుగు సీట్లకే పరిమితమైన వైఎస్ఆర్ సీపీ

ఆంధ్రప్రదేశ్‌లో ఎవరూ ఊహించని ఫలితాలు వచ్చాయి. ఇటు అసెంబ్లీ, అటు లోక్ సభ ఎన్నికల్లోనూ టీడీపీ కూటమి అభ్యర్థులు విజయ దుందుభి మోగించారు. 175 అసెంబ్లీ, 25 లోక్ సభ నియోజకవర్గాలు ఉన్నాయి. కాగా, లోక్ సభ స్థానాల్లో టీడీపీ 16, జనసేన 2, బీజేపీ 3, వైఆర్ఎస్ సీపీ 4 స్థానాల్లో విజయం సాధించింది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ 144 సీట్లలో పోటీ చేసి 135 స్థానాల్లో గెలిచింది. జనసేన 21 స్థానాల్లో పోటీ చేయగా 21 సీట్లను కైవసం చేసుకుంది. ఇక, బీజేపీ 10 సీట్లలో పోటీ చేయగా.. 8 చోట్ల గెలుపొందింది. గత ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన వైసీపీ.. ఈసారి 11 సీట్లకే పరిమితమైంది. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గాను ఎన్డీయే కూటమి 164 సీట్ల అఖండ మెజారిటీతో అధికారాన్ని కైవసం చేసుకుంది. -విశ్వంభర, అమరావతి



లోక్ సభ : అనకాపల్లి
పేరు : సి.ఎం. రమేష్
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :762069

లోక్ సభ : అనకాపల్లి
పేరు : బుడి ముత్యాల నాయుడు
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :465539

లోక్ సభ : అనకాపల్లి
పేరు : వేగి వెంకటేశ్
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :25651



లోక్ సభ : రాజమండ్రి
పేరు : దగ్గుబాటి పురంధరేశ్వరి
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :726515

లోక్ సభ : రాజమండ్రి
పేరు : డా. గూడూరి శ్రీనివాస్
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :487376

లోక్ సభ : రాజమండ్రి
పేరు : గిడుగు రుద్రరాజు
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :32508



లోక్ సభ : నర్సాపురం
పేరు : భూపతిరాజు శ్రీనివాస వర్మ
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :707343

లోక్ సభ : నర్సాపురం
పేరు : ఉమాబాల గూడూరి
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :430541

లోక్ సభ : నర్సాపురం
పేరు : కే.బీ.ఆర్ నాయుడు
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :35213



లోక్ సభ :కాకినాడ
పేరు : తంగెళ్ళ ఉదయ్ నివాస్
పార్టీ : జనసేన
పోలైన ఓట్లు :729699

లోక్ సభ : కాకినాడ
పేరు : చలమలశెట్టి సునిల్
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :500208

లోక్ సభ : కాకినాడ
పేరు : పల్లంరాజు
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :21109



లోక్ సభ : మచిలీపట్నం
పేరు : బాలశౌరీ వల్లభనేని
పార్టీ : జనసేన
పోలైన ఓట్లు :724439

లోక్ సభ : మచిలీపట్నం
పేరు : సింహాద్రి చంద్రశఖర్ రావు
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :501260

లోక్ సభ : మచిలీపట్నం
పేరు : గొల్లు కృష్ణ
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :31825



లోక్ సభ :శ్రీకాకుళం
పేరు : రాంమ్మోహన్ నాయుడు
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :754328

లోక్ సభ :శ్రీకాకుళం
పేరు : తిలక్ పెరడ
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :426427


లోక్ సభ :శ్రీకాకుళం
పేరు : పెదాడ పరమేశ్వర రావు
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :7172



లోక్ సభ : విజయనగరం
పేరు : అప్పల నాయుడు కలిశెట్టి
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :743113

లోక్ సభ : విజయనగరం
పేరు : బెల్లాన చంద్రశేఖర్
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :493762

లోక్ సభ :విజయనగరం
పేరు : బొబ్బిలి శ్రీను
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :10623



లోక్ సభ : విశాఖపట్నం
పేరు : శ్రీభరత్ మతుకుమిల్లి
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :907467

లోక్ సభ :విశాఖపట్నం
పేరు : ఝాన్సీ లక్ష్మీ బొత్స
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :403220

లోక్ సభ :విశాఖపట్నం
పేరు : పి. సత్య రెడ్డి
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :30267



లోక్ సభ : అమలాపురం
పేరు : జీ.ఎం. హరీష్ బాలయోగి
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :796981

లోక్ సభ: అమలాపురం
పేరు : రాపాక వరప్రసాద రావు
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :454785


లోక్ సభ :అమలాపురం
పేరు : గౌతమ్ జంగ
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :15082



లోక్ సభ : ఏలూరు
పేరు : పుట్ట మహేష్ కుమార్
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :746351

లోక్ సభ :ఏలూరు
పేరు : కరుమూరి సునిల్ కుమార్
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :564494

లోక్ సభ :ఏలూరు
పేరు : కావూరి లావణ్య
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :20826



లోక్ సభ : విజయవాడ
పేరు : కేసినేని శివనాథ్
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :794154

లోక్ సభ: విజయవాడ
పేరు : కేసినేని శ్రీనివాస్ (నాని)
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :512069

లోక్ సభ :విజయవాడ
పేరు : భార్గవ్ వల్లూరు
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :24106



లోక్ సభ : గుంటూరు
పేరు : డా.చంద్రశేఖర్ పెమ్మసాని
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :864948

లోక్ సభ :గుంటూరు
పేరు : కిలారి వెంకట రోషయ్య
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :520253

లోక్ సభ :గుంటూరు
పేరు : జంగాల అజయ్ కుమార్
పార్టీ : సీపీఐ
పోలైన ఓట్లు :8637



లోక్ సభ : నర్సారావుపేట
పేరు : లావు శ్రీకృష్ణదేవరాయలు
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :807996

లోక్ సభ: నర్సారావుపేట
పేరు : అనిల్ కుమార్
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :648267


లోక్ సభ :నర్సారావుపేట
పేరు : అలెగ్జాండర్ సుధాకర్
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :18046



లోక్ సభ : బాపట్ల
పేరు : కృష్ణ ప్రసాద్ తెన్నేటి
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :717493

లోక్ సభ :బాపట్ల
పేరు : నందిగాం సురేష్ బాబు
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :509462

లోక్ సభ :బాపట్ల
పేరు : జె.డి. శీలం
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :43259



లోక్ సభ : ఒంగోల్
పేరు : మాగుంట శ్రీనివాసులు
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :701894

లోక్ సభ :ఒంగోల్
పేరు : డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :651695

లోక్ సభ :ఒంగోల్
పేరు : ఈద సుధాకర రెడ్డి
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :26722



లోక్ సభ : నంద్యాల
పేరు : డా. బైరెడ్డి శబరి
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :701131

లోక్ సభ :నంద్యాల
పేరు : పోచ బ్రహ్మనంద రెడ్డి
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :589156

లోక్ సభ :నంద్యాల
పేరు : జె. లక్ష్మినరసింహ యాదవ్
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :56204



లోక్ సభ : కర్నూల్
పేరు : నాగరాజు పంచలింగాల
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :658914

లోక్ సభ :కర్నూల్
పేరు : బి.వై. రామయ్య
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :547616

లోక్ సభ :కర్నూల్
పేరు : పి.జి. రామపుల్లయ్య యాదవ్
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :70373



లోక్ సభ : అనంతపూర్
పేరు : జి.లక్ష్మీనారాయణ వాల్మీకి
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :768245

లోక్ సభ :అనంతపూర్
పేరు : శంకర్ నారాయణ
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :579690

లోక్ సభ :అనంతపూర్
పేరు : మల్లికార్జున వజ్జల
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :43217


లోక్ సభ : హిందూపూర్
పేరు : బి.కె. పార్థసారథీ
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :725534


లోక్ సభ :హిందూపూర్
పేరు : జె. శాంత
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :593107



లోక్ సభ :హిందూపూర్
పేరు : బి.ఎ. సమద్ షాహీన్
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :55059


లోక్ సభ : నెల్లూర్
పేరు : ప్రభాకర్ రెడ్డి వేమిరెడ్డి
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :766202


లోక్ సభ :నెల్లూర్
పేరు : విజయసాయి రెడ్డి
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :520300


లోక్ సభ :నెల్లూర్
పేరు : కొప్పుల రాజు
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :54844


లోక్ సభ : చిత్తూరు
పేరు : దగ్గుమల్ల ప్రసాదరావు
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :778071


లోక్ సభ :చిత్తూరు
పేరు : రెడ్డప్ప. ఎన్
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :557592


లోక్ సభ :చిత్తూరు
పేరు : మోతుకూర్ జగపతి
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :30150


లోక్ సభ : అరకు
పేరు : గుమ్మ తనుజా రాణి
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :477005


లోక్ సభ :అరకు
పేరు : కొత్తపల్ల గీత
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :426425


లోక్ సభ :అరకు
పేరు : అప్పలసర్స పచ్చిపెంట
పార్టీ : సీపీఐ(ఎం)
పోలైన ఓట్లు :123129


లోక్ సభ : కడప
పేరు : వై.ఎస్. అవినాష్ రెడ్డి
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :605143


లోక్ సభ :కడప
పేరు : భూపేష్ సుబ్బరామి రెడ్డి
పార్టీ : తెలుగుదేశం
పోలైన ఓట్లు :542448


లోక్ సభ :కడప
పేరు : వైఎస్ షర్మిల
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :141039


లోక్ సభ : తిరుపతి
పేరు : గురుమూర్తి మద్దిల
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :632228


లోక్ సభ :తిరుపతి
పేరు : వరప్రసాదరావు వెలగపల్లి
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :617659


లోక్ సభ :తిరుపతి
పేరు : చింత మోహన్
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :65523


లోక్ సభ : రాజంపేట్
పేరు : పి.వి. మిధున్ రెడ్డి
పార్టీ : వైఎస్ఆర్సీపీ
పోలైన ఓట్లు :644844


లోక్ సభ :రాజంపేట్
పేరు : నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి
పార్టీ : బీజేపీ
పోలైన ఓట్లు :568773


లోక్ సభ :రాజంపేట్
పేరు : షేక్ బషీద్
పార్టీ : కాంగ్రెస్
పోలైన ఓట్లు :53300



# టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా
# గెలుపు బోణీ

- గ్రూప్ఏ మ్యాచ్‌లో టీమిండియా × ఐర్లాండ్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న టీమిండియా
- 16 ఓవర్లలో 96 పరుగులకు ఐర్లాండ్ ఆలౌట్
- 12.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా





**విశ్వంభర, స్పోర్ట్స్ :**
రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా విజయంతో టీ20 వరల్డ్ కప్ ప్రస్థానం ప్రారంభించింది. న్యూయార్క్‌లోని నసావు కౌంటీ స్టేడియంలో ఐర్లాండ్ జరిగిన గ్రూప్ఏ మ్యాచ్‌లో టీమిండియా 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్ లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు 16 ఓవర్లలో 96 పరుగులకు ఆలౌట్ అయింది. 97 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 12.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి ఛేదించింది. కెప్టెన్ రోహిత్ శర్మ 52 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. రిషబ్ పంత్ 36 పరుగులతో జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. రోహిత్ శర్మ 4 ఫోర్లు, 3 సిక్సులు... పంత్ 3 ఫోర్లు, 2 సిక్సులు బాదారు. విరాట్ కోహ్లీ 1, సూర్యకుమార్ యాదవ్ 2 పరుగులు చేసి అవుటయ్యారు. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అడైర్ 1, బెంజమిన్ వైట్ 1 వికెట్ తీశారు. టీమిండియా తన తదుపరి మ్యాచ్ ను జూన్ 9న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో ఆడనుంది.

**రోహిత్- విరాట్ జోడీ:**
అందరూ అన్నట్లుగానే ఈ మ్యాచ్‌లో రోహిత్‌తో కలిసి విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్ ప్రారంభించాడు. దీంతో ఈ స్టార్ జోడీయే మ్యాచ్ ముగిస్తుందని అనుకున్నారు. కానీ, మూడో ఓవర్లో భారీ షాట్‌కు ప్రయత్నించి న విరాట్ క్యాచౌట్‌గా పెవిలియన్ చేరాడు. దీంతో 22 పరుగులకే తొలి వికెట్ కోల్పోయింది. ఇక వన్‌డౌన్‌లో దిగిన పంత్‌తో రోహిత్ స్కోర్ బోర్డును ముందుకు నడిపించాడు. ఆ పిచ్‌పై ఇతర బ్యాటర్లు సింగిల్స్ తీయడానికి కష్టపడుతుంటే రోహిత్ బౌండరీలతో అలరించాడు. ఈ క్రమంలో టీ20ల్లో 30వ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇక 52 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్‌గా రోహిత్ క్రీజును వదిలాడు. చివర్లో సూర్య భారీ షాట్‌కు యత్నించి ఔటయ్యాడు. తర్వాత పంత్ మ్యాచ్ ముగించాడు.

**రోహిత్ @4000:**
రోహిత్ శర్మ టీ20ల్లో 4 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. 26 పరుగులు వ్యక్తిగత స్కోర్ వద్ద రోహిత్ ఈ మైలురాయి అందుకున్నాడు. ఇప్పటి వరకు రోహిత్ టీ20ల్లో 4026 పరుగులు బాదాడు. ఈ క్రమంలో టీ20ల్లో అత్యధిక పరుగులు బాదిన టాప్ 2 బ్యాటర్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ (4038) టాప్‌లో ఉండగా పాక్ బ్యాటర్ బాబర్ ఆజమ్ (4023) మూడో స్థానం లో కొనసాగుతున్నాడు. ఇక ఈ మ్యాచ్‌లో రోహిత్ 1000 టీ20 వరల్డ్‌కప్ పరుగులు కూడా పూర్తి చేసుకున్నాడు.

**అక్షర్ @50:**
స్పిన్నర్ అక్షర్ పటేల్ అరుదైన ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో ఒక వికెట్ దక్కించుకున్నాడు. ఈ క్రమంలో అక్షర్ టీ20ల్లో 50 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఇప్పటివరకు 53 మ్యాచ్‌ల్లో 50 వికెట్లు పడగొట్టాడు. 39 అత్యుత్తమ ప్రదర్శన.



# ‘ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం..’
## వైఎస్ షర్మిల ట్వీట్

**విశ్వంభర, కడప:** ఏపీలో ఎన్నికల ఫలితాలపై ఆ రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. తన అధికారిక ఎక్స్ (X) ఖాతాలో ఆమె బుధవారం ఓ పోస్ట్ చేశారు. రాష్ట్ర ప్రజల ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు షర్మిల శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన కొత్త ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలంటూ సూచనలు చేస్తూ ఇలా రాసుకొచ్చారు. ప్రత్యేక హోదా, పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టుల పూర్తి, రాజధాని నిర్మాణం, నిరుద్యోగ బిడ్డలకు పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన జరగాలని ఆకాంక్షించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా సాగాలని పేర్కొన్నారు.. ప్రజలు ఇచ్చిన ఇంతపెద్ద మెజారిటీతో ముందుకు ఎలా అడుగువేయాలో ఆలోచన చేసి వేయాలని సూచించారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఆలోచన చేసి, కేంద్ర సర్కారు ప్రత్యేక హోదా కోసం హామీ ఇస్తేనే అన్ని విభజన హామీలకు కట్టుబడి ఉంటేనే ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ, జనం గొంతుకగా మారిన కాంగ్రెస్ పార్టీ.ఇక మీద కూడా రాష్ట్ర ప్రజల పక్షాన నిలబడుతుందని, ప్రభుత్వ నిర్లక్ష్యాలను ఎండగడుతుంది’ అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

# ‘బలగం’ మొగిలయ్యకు తీవ్ర అస్వస్థత



**విశ్వంభర, వరంగల్ :**
జబర్దస్త్ ఫేమ్ వేణు దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం ‘బలగం’. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా అలరించింది. అయితే ఈ సినిమాలో క్లైమాక్స్ పాట అందరినీ ఏడిపించిన విషయం తెలిసిందే. బుడగజంగాల కళాకారులు పస్తం మొగిలయ్య దంపతులు పాడిన ఈ పాట తెలంగాణ ప్రజలను కన్నీళ్లు పెట్టించింది. అయితే ప్రస్తుతం మొగిలయ్య ఆరోగ్య పరిస్థితి బాగాలేదు. ఆయన తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు ఆయనను వరంగల్‌లోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చేర్పించారు. మొగిలయ్య కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఇక మొగిలయ్య ప్రాణాలను కాపాడాలని, తమని ఆదుకోవాలని ఆయన భార్య కొమురమ్మ ప్రభుత్వాన్ని వేడుకుంది. ఇదివరకే మొగిలయ్య అనారోగ్యానికి గురి కాగా మెగాస్టార్ చిరంజీవి సాయమందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదుకుంటామని హామీ ఇచ్చింది. అయితే ఇప్పుడు రేవంత్ ప్రభుత్వంలో మొగిలయ్యను ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ తరుణంలోనే తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బలగం మొగిలయ్య భార్య కోరింది. ఎవరైనా సాయం చేయాలని వేడుకుంది.

# స్ఫూర్తి పొందుతా.. కష్టపడతా..

విశ్వంభర, సినిమా: తాను పక్కవారి నుంచి స్ఫూర్తి పొందుతానని హీరోయిన్ సమంత అన్నారు. ప్రతి రంగంలో ఒకరితో మరొకరు పోల్చుకోవడం సహజమని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. వారి విజయాలను చూసి కష్టపడి పనిచేయాలని అనుకుంటున్నట్లు తెలిపారు. ఐఎండీబీ 'టాప్ 100 మోస్ట్ వ్యూడ్ ఇండియన్ స్టార్స్' లో 13వ స్థానాన్ని సొంతం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గొప్ప సినిమాల్లో అవకాశాలు వస్తున్నాయని, ఇకపై మరింత కష్టపడి పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా, సమంత మయోసైటిస్ కారణంగా కొంతకాలం ఇండస్ట్రీ నుండి బ్రేక్ తీసుకుంది మళ్లీ ఇప్పుడు రియంట్రీ ఇచ్చింది సమంత. అక్కినేని నాగచైతన్య ని ప్రేమించే పెళ్లి చేసుకుంది కొన్ని రోజులకే విడాకులు తీసుకొని విడిపోయింది తర్వాత మాయోసైటిస్ కారణంగా బాధపడింది. మూవీస్ కి గ్యాప్ ఇచ్చింది ఈ మధ్య మళ్ళీ రీఎంట్రీ ఇచ్చింది.



# తల్లి పాత్రలో స్టార్ హీరోయిన్



**విశ్వంభర, సినిమా:** మాస్ యాక్షన్ సినిమాలు చేయడంలో నక్కిన త్రినాథరావుకి మంచి నైపుణ్యం ఉంది. ఆయన నుంచి ఆ మధ్య వచ్చిన 'ధమాకా' సినిమా, వసూళ్ల పరంగా దూసుకెళ్లింది. ఆ తరువాత ప్రాజెక్టును ఆయన సందీప్ కిషన్ హీరోగా పట్టాలెక్కిస్తున్నాడు. ఈ పాటికే ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లవలసి ఉంది. కొన్ని కారణాల వలన ఆలస్యమైంది. ఈ సినిమా కోసం 'స్టిల్ బ్యాచ్ లర్' .. 'రేంజ్ మాస్టర్' అనే టైటిల్స్ ను పరిశీలించారు. అయితే 'ధమాకా' టైటిల్ సెంటిమెంట్ ను దృష్టిలో పెట్టుకుని 'మజాకా' అనే టైటిల్ ను దాదాపు ఫిక్స్ చేసినట్టుగా సమాచారం. ఈ సినిమాలో కథానాయికగా రీతూ వర్మ కనిపించనుంది. రాజేశ్ దండా ఈ సినిమాకి నిర్మాత. ఈ సినిమాలో సందీప్ కిషన్ తండ్రిగా రావు రమేశ్ నటిస్తున్నాడు. ఇక హీరోకి తల్లిగా 'మన్మథుడు' బ్యూటీ అన్షూ కనిపించనుంది. 'మన్మథుడు' సినిమాతో ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న ఆమె, ఈ సినిమాతోనే రీ ఎంట్రీ ఇస్తోంది. ఈ నెలలోనే సెట్స్ పైకి వెళుతున్న ఈ సినిమాకి, భీమ్స్ సంగీతాన్ని అందిస్తున్నాడు.


## 'నిప్పురవ్వ' తరువాత బాలయ్యతో అందుకే చేయలేదు

### విజయశాంతి

విశ్వంభర, సినిమా: టాలీవుడ్ లో నిన్నటితరం హీరోయిన్ గా విజయశాంతి ఒక వెలుగు వెలిగారు. ఇక్కడి స్టార్ హీరోలందరి సరసన ఆమె నటించారు. ఒకానొక దశలో ఇక్కడి నెంబర్ వన్ హీరోయిన్ గా నిలిచారు. గ్లామర్ పరంగాను .. నటన పరంగాను ఆమె తనదైన ముద్ర వేశారు. చిరంజీవి .. బాలకృష్ణ సరసన కథానాయికగా ఆమె ఎక్కువ సినిమాలలో కనిపించారు. అలాంటి విజయశాంతి 'నిప్పురవ్వ' సినిమా తరువాత బాలకృష్ణతో కలిసి నటించలేదు. అందుకు కారణం ఇదేనంటూ, అనేక కథనాలు వినిపిస్తూ వచ్చాయి. ఆ విషయాన్ని గురించి ఒక ఇంటర్వ్యూలో విజయశాంతి మాట్లాడుతూ, "బాలకృష్ణగారితో 'నిప్పురవ్వ' తరువాత నటించకపోవడానికి వేరే కారణమంటూ ఏమీ లేదు.



ఆ సమయంలో నేను వేరే సినిమాలతో బిజీగా ఉన్నాను" అని అన్నారు. " ఆ సమయంలోనే నేను లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు వరుసగా సైన్ చేయడం .. ఆ తరహా కథలే నాకు రావడం జరిగింది. దాదాపు నా సినిమాలు కూడా ఒక హీరో స్థాయి సినిమాలతో సమానంగా ఆడేవి. అప్పుడు నేను తీసుకున్న పారితోషికం కూడా ఎక్కువ. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో హీరో ఇమేజ్ వస్తుందనీ .. యాక్షన్ సినిమాలు చేస్తాననీ .. అంత బిజీ అవుతానని నేనే అనుకోలేదు. అందువల్లనే ఇక ఇతర హీరోలతో చేయలేకపోయాను" అని చెప్పారు.



## త్రివిక్రమ్, హరీశ్ శంకర్‌తో రామ్..

**విశ్వంభర, సినిమా :** రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో 'డబుల్ ఇస్మార్ట్' సినిమా రూపొందుతోంది. గతంలో వీరి కాంబినేషన్ లో ఘన విజయాన్ని అందుకున్న 'ఇస్మార్ట్ శంకర్' సినిమాకి ఇది సీక్వెల్. త్వరలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి పూరి ప్రయత్నాలు చేస్తున్నాడు. ఆ తరువాత సినిమాను రామ్ ఎవరితో చేయనున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఆ మధ్య ఆమ్ కి హరీశ్ శంకర్ ఒక కథను వినిపించినట్టుగా ఒక టాక్ వచ్చింది. అదే విధంగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రామ్ చేయనున్నాడనే ప్రచారం జరిగింది. ప్రస్తుతం 'మిస్టర్ బచ్చన్' సినిమాతో బిజీగా ఉన్న హరీశ్, ఆ తరువాత పవన్ ప్రాజెక్టుతో బిజీ కానున్నాడు. అందువలన ఇప్పుడు త్రివిక్రమ్ పేరు మరోసారి తెరపైకి వచ్చింది. వెంకటేశ్ .. బన్నీలలో ఎవరో ఒకరితో త్రివిక్రమ్ సెట్స్ పైకి వెళతాడనే వార్త షికారు చేసింది. కానీ ఇప్పుడు రామ్ తోనే త్రివిక్రమ్ ఒక సినిమా చేయనున్నాడనేది బలంగా వినిపిస్తోంది. స్రవంతి బ్యానర్ లోనే ఈ ప్రాజెక్టు ఉంటుందని అంటున్నారు. త్వరలోనే ఈ విషయానికి సంబంధించిన క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# పిఠాపురం ఎమ్మెల్యే గారు.. వెంకీమామ పోస్ట్..

**విశ్వంభర, సినిమా:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో పిఠాపురంలో గెలవడమే కాక జనసేన తరపున నిల్చున్న 21 మంది ఎమ్మెల్యేలు, రెండు ఎంపీలు గెలిచారు. అభిమానులు, కార్యకర్తలు ఆనందంలో ఉన్నా ముఖ్యంగా సినీ పరిశ్రమ నుంచి పవన్ కళ్యాణ్ కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే అనేకమంది స్టార్ హీరోలు, డైరెక్టర్లు, నిర్మాతలు పవన్ కళ్యాణ్ కు కంగ్రాట్స్ చెప్తూ ట్వీట్స్ చేశారు. కొద్దీ సేపటి క్రితమే జూనియర్ ఎన్టీఆర్ కూడా పవన్ కళ్యాణ్ ని అభినందిస్తూ ట్వీట్ చేశారు. తాజాగా విక్టరీ వెంకటేష్ పవన్ కళ్యాణ్ గెలుపు పై స్పందిస్తూ ట్వీట్ చేశారు. వెంకటేష్ తన ట్వీట్ లో.. కంగ్రాట్స్ డియర్ పవన్ కళ్యాణ్ ఇంతటి భారీ విజయం సాధించినందుకు. దీనికి నీకంటే అర్హులు ఎవరు లేరు. నువ్వు మరింత ఎత్తుకు ఎదిగి ప్రజలకు సేవ చేయాలనే మీ కృషి, శక్తి, అంకితభావం కొనసాగించాలి, అలాగే నీకు అంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను పిఠాపురం ఎమ్మెల్యే గారు అని పోస్ట్ చేసాడు. అలాగే చంద్రబాబుకు కూడా అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. అయితే చివర్లో పిఠాపురం ఎమ్మెల్యే గారు అంటూ వెంకిమామ పోస్ట్ చేయడంతో ఈ ట్వీట్ మరింత వైరల్ అవుతుంది. దీనిపై పవన్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పవన్ - వెంకటేష్ కలిసి గోపాల గోపాల సినిమా చేసిన సంగతి తెలిసిందే. వీరిద్దరూ ఆధ్యాత్మికత, పుస్తకాల విషయంలో మంచి స్నేహితులు కూడా. ఇక వెంకటేష్ ఈ ఎన్నికల్లో తమ బంధువులైన ఇద్దరు అభ్యర్థుల కోసం ప్రచారం చేయగా వాళ్ళు కూడా గెలిచారు. తెలంగాణ ఖమ్మం లోక్ సభ ఎన్నికల్లో వెంకటేష్ వియ్యంకుడు రామసహాయం రఘురాంరెడ్డి కాంగ్రెస్ తరపున పోటీ చేయగా వెంకటేష్ ఆయనకు మద్దతుగా ప్రచారం చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ నుంచి నుంచి పోటీ చేసిన కామినేని శ్రీనివాస్ కూడా వెంకటేష్ బంధువు కావడంతో మద్దతుగా ప్రచారం చేశారు. ఈ ఇద్దరూ కూడా గెలిచారు.



# ఎక్స్పైరి డేట్ v/s బెస్ట్ బిఫోర్ డేట్

**విశ్వంభర, ఫీచర్:** బయట తీసుకునే ఆహారాలపై గడువు తేదీని చూసి మాత్రమే తీసుకోవాలి. ఆహారాలు అనే కాదు. ఏది కొన్నా ఎక్స్‌పైరీ డేట్ దాటిందా లేదా అని కచ్చితంగా చూడాలి. అయితే కొన్నింటికి బెస్ట్ బిఫోర్ అని ఉంటుంది. ఎక్స్‌పైరీ డేట్‌కు బెస్ట్ బిఫోర్ డేట్‌కు తేడా ఏంటో తెలుసా..? రెండు ఆ డేట్ లోపు వాడేయాలి అంతే కదా అనుకుంటున్నారా..? కాదు తేడా ఉంది.

మీ ఆహార లేబుల్‌లను సరిగ్గా చదవడానికి ఫుడ్ సేఫ్టీ & స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI) నుండి ఇక్కడ ఒక సాధారణ గైడ్ ఉంది. ప్యాక్ చేయబడిన ఆహార ఉత్పత్తులు సాధారణంగా 'ఎక్స్‌పైరీ' డేట్‌తో మరియు లేబుల్‌పై ప్రింట్ చేయబడిన 'బెస్ట్ బిఫోర్' డేట్‌తో వస్తాయి. చాలా సందర్భాలలో, 'బెస్ట్ బిఫోర్' తేదీని దాటిన ఆహార ప్యాకేజీలు పాడేపోయాయి అని వాడరు. అలాగే, గడువు తేదీ దాటిన ఆహార పదార్థాలను చెత్తబుట్టలో వేస్తారు.

**ఈ రెండు తేదీల మధ్య తేడాను గుర్తించండి**

అయితే ఈ రెండు తేదీల మధ్య తేడా ఏంటని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఆహారం యొక్క నాణ్యత, రుచి లేదా స్ఫుటత సిఫార్సు చేసిన తేదీ కంటే ఒకేలా ఉండవు. అలాగే గడువు తేదీ దాటిన ఆహార ఉత్పత్తులను ఉపయోగించడం సురక్షితం కాదని పేర్కొంది. ప్యాక్ చేసిన ఆహారపదార్థాల విషయానికి వస్తే, వాటిలో ఉండే పదార్థాలను నిర్దిష్ట తేదీ నాటికి అవి సురక్షితంగా ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి లేబుల్‌లను చదవడం చాలా ముఖ్యం. కొన్ని ఆహారాలు నిర్దిష్ట కాలం తర్వాత బ్యాక్టీరియా పెరుగుదలకు ఎక్కువ అవకాశం ఉంది. కాబట్టి వాటిని ఉపయోగించడం సురక్షితం కాదని వ్యక్తులు అర్థం చేసుకోవడానికి గడువు తేదీ సహాయపడుతుంది.




- రెండింటికి మధ్య తేడా ఏంటి..?
- ఎక్స్పైరీ డేట్ తర్వాత వాటిని వినియోంచవద్దా..?
- ఫుడ్ సేఫ్టీ & స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏం చెబుతుంది?

**తేదీలను తనిఖీ చేయడం మర్చిపోవద్దు**

FSSAI ఇలా చెప్పింది, "ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేసేటప్పుడు, ఎల్లప్పుడూ తయారీ తేదీని తనిఖీ చేయండి, ఉత్తమంగా ఉపయోగించే ముందు మరియు గడువు తేదీని తనిఖీ చేయండి. తయారీ తేదీ మీకు తయారీ మరియు ప్యాకేజింగ్ తేదీని తెలియజేస్తుంది. ఉత్తమమైన తేదీని ఆహారంలో ఉన్న తేదీని సూచిస్తుంది. వినియోగించడానికి ఉత్తమ రూపం. అంటే, నిర్దిష్ట ప్యాక్ చేయబడిన ఆహారం 10 ఏప్రిల్ 2024న ప్యాక్ చేయబడి, 3 నెలల కంటే ముందు ఉత్తమమైనదిగా ఉంటే, నాణ్యత, రుచి మరియు పోషకాలు చెక్కుచెదరకుండా ఉండేలా ఆహారాన్ని 10 జూలై 2024లోపు ఉపయోగించాలి. అయితే, 'బెస్ట్ బిఫోర్' తేదీ తర్వాత, ఆహారం రుచి, తాజాదనం, వాసన లేదా పోషకాలను కోల్పోవచ్చు. అయితే ఆహారం సురక్షితం కాదని దీని అర్థం కాదని FSSAI స్పష్టం చేసింది.

**డేట్ దాటితే విషపూరితమైన ఆహారమే..**

మరోవైపు గడువు తేదీ అనేది ఆహారం తీసుకోవడం సురక్షితం కానటువంటి తేదీని సూచిస్తుంది. 'బెస్ట్ బిఫోర్' తేదీ తర్వాత ఆహారాన్ని తీసుకోవచ్చు, అయితే గడువు తేదీ తర్వాత ఆహారం తీసుకోవడం మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. గడువు తేదీ జూన్ 30 2024 అయితే, ఈ తేదీ తర్వాత ఆహార ఉత్పత్తిని తీసుకోవడం సురక్షితం కాదని మరియు మీ ఆరోగ్యానికి హాని కలిగించవచ్చని FSSAI తెలిపింది, కాబట్టి గడువు తేదీ దాటిన ఆహారాన్ని ఎప్పుడూ తీసుకోవద్దు ఎందుకంటే అది సురక్షితం కాదు.

# అజినోమోటో (ఉప్పు) నిజంగా విషపూరితమా?



- ఫాస్ట్ ఫుడ్, బిర్యానీల్లో రుచికి వినియోగం
- జంక్‌ఫుడ్స్‌లో అత్యధికంగా వాడకం
- నాడీ వ్యవస్థ, మెదడుపై తీవ్ర ప్రభావం
- గర్భిణీలు దాని రుచికి దూరంగా ఉండటమే మంచిది
- రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్లు వచ్చే చాన్స్

**విశ్వంభర, ఫీచర్ :** మన ఆరోగ్యం పూర్తిగా మనం తినే ఆహారం మీద ఆధారపడి ఉంటుంది. మనం ఎలాంటి ఆహారం తింటున్నాం, ఎందులో వండిన ఆహారం తింటున్నాం ఇది చాలా ముఖ్యం. వంట చేసేవాళ్లకు అజినోమోటో గురించి బాగా తెలుసు. ఇది ఒక రకమైన ఉప్పు. జంక్‌ఫుడ్స్‌లో, బిర్యానీల్లో దీన్ని ఎక్కువగా వాడుతుంటారు. కానీ ఇది ఆరోగ్యానికి మంచిదేనా..? దీని వాడకం ఎలాంటి ప్రమాదాలకు దారితీస్తుంది మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? చాలా తక్కువ మొత్తంలో వేస్తున్నాం.

**కదా ఏం కాదులే అనుకుంటున్నారా..?**

అజినోమోటో ఒక రకమైన రసాయనం. దీనినే ఎంఎస్‌జీ అని కూడా అంటారు. ఎంఎస్‌జీ అనేది మోనోసోడియం గ్లుటామేట్. ఇది ప్రొటీన్‌లో భాగం. దీనిని అమినో యాసిడ్ అని కూడా అంటారు. అజినోమోటోను 1909లో జపనీస్ శాస్త్రవేత్త కికునావో అకేడా కనుగొన్నారు.



**అజినోమోటో ఎలాంటి ఆహారంలో వాడతారు..?**

నూడుల్స్, ఫ్రైడ్ రైస్ మరియు మంచూరియన్, సూప్ వంటకాలు వంటి చాలా చైనీస్ వంటకాలలో అజినోమోటోను ఉపయోగిస్తారు. అలాగే, దీనిని పిజ్జా, బర్గర్, మ్యాగీ మసాలాలు, జంక్ ఫుడ్, టొమాటో సాస్, సోయా సాస్ మరియు చిప్స్‌లో ఉపయోగిస్తారు.

**అజినోమోటో వల్ల కలిగే నష్టాలు..**

**నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది:**

చైనీస్ వంటకాల్లో ఉపయోగించే అజినోమోటో నాడీ వ్యవస్థను బాగా ప్రభావితం చేస్తుంది. ఇందులోని గ్లుటామిక్ యాసిడ్ మెదడులో న్యూరోట్రాన్స్‌మిటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఎక్కువగా ఉంటే మెదడుకు ప్రమాదం ఏర్పడుతుంది.

**బరువు పెరగడం :**

నేడు చాలా మంది జంక్ ఫుడ్ తినడానికి ఇష్టపడుతున్నారు. రెండో విషయం ఏమిటంటే నేటి ఆహారపు అలవాట్లు దిగజారిపోయాయి. కరకరలాడే ఆహారాల రుచిని మెరుగుపరచడానికి అజినోమోటోను ఉపయోగిస్తారు. అటువంటి పరిస్థితిలో, అజినోమోటో మీ ఆకలిని పెంచుతుంది. దీనివల్ల పదే పదే తినడం వల్ల ఊబకాయం వస్తుంది.

**గర్భిణీ స్త్రీలకు ప్రమాదం :**

గర్భిణీ స్త్రీలు చైనీస్ ఆహారాన్ని ఎప్పుడూ తినకూడదు. దీనికి ప్రధాన కారణం అజినోమోటో. ఎందుకంటే ఇందులో సోడియం ఎక్కువగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సోడియం ఎక్కువగా తినడం వల్ల కడుపు ఉబ్బరం మరియు అసౌకర్యం కలుగుతుంది. ఇది శిశువుపై కూడా ప్రభావం చూపుతుంది.

**అధిక రక్తపోటు సమస్య :**

చైనీస్ ఆహారంలో అజినోమోటో రక్తపోటు సమస్యను కలిగిస్తుంది. బహుశా, మీరు ఇప్పటికే రక్తపోటు పేషెంట్ అయితే, అజినోమోటో ఫుడ్ తినకండి. దీని వల్ల రక్తపోటు సమస్య పెరుగుతుంది.

**నిద్రలేమి మరియు మైగ్రేన్లు :**

మీకు నిద్ర మరియు మైగ్రేన్ సమస్యలు ఉంటే, అజినోమోటో ఒక ప్రధాన కారణం కావచ్చు. ఇది నిద్రలేమి మరియు తీవ్రమైన తలనొప్పికి కారణమవుతుంది. అలాగే అజినోమోటో ఫుడ్ తినడం వల్ల రోజంతా అలసటగా ఉంటుంది.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com